వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 26, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## ఉద్యోగులు సమయపాలన పాటించాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

### ఆ సీనియర్ మంత్రి

# నా అక్రమాలకు అండ

2 లో..



- "జవర్తి బ్రాండ్" తెంపరి సవాళ్ళు
- నకిలీ మొక్కజొన్న విత్తనాలపై కలెక్టర్ స్పందన
- ఆర్‌డిఓ నేతృత్వంలో విచారణ షురు
- దళారీపై క్రిమినల్ కేసులు పెట్టాలంటూ డిమాండ్లు
- గత 15 ఏళ్ళుగా సాగుతున్న దందా
- వ్యవసాయ మంత్రిని కలవనున్న బాధితులు

ములుగు క్రైం(వెంకటాపురం)-ప్రభాతవార్త:
వాజేడు-వెంకటాపురం మండలాల్లో సంచలనం రేపిన కల్తీ మొక్కజొన్న విత్తనాల ఉదంతం కొత్తమలుపు తిరిగింది. రైతులను నిండాముంచిన "జవర్తి బ్రాండ్" దోపిడీపై ప్రభాతవార్త అందిస్తున్న వరుస కథనాల క్రమంలో జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. దీంతో ఆర్‌డిఓ నేతృత్వంలో మంగళవారం వెంకటాపురం తహశీల్దార్ కార్యాలయంలో అక్రమాల పుట్టపై ఆరాతీసే తంతు మొదలైంది. విత్తన కంపెనీలు, అలానే వారి ఆర్గనైజర్ల వద్ద ఉన్న బాధిత రైతుల జాబితాను పరిశీలించారు. గ్రామాలవారీగా 8మంది ఎఈఓలు తనిఖీలు జరిపి, ప్రతీ బాధిత రైతుని వ్యక్తిగతంగా కలిసి వారినుంచి వాంగ్మూలాలు సేకరించాలని ఆర్‌డిఓ ఆదేశించారు. ఈవిధంగా చేయడం ద్వారా ప్రతీరైతుయొక్క సమగ్ర సమాచారం అందుతుందని, ఎవరికి ఎంతమేర నష్టం జరిగిందో ఒక అంచనా దొరికితే పరిహారం అందించడానికి వీలవుతుందని విచారణాధికారి సూచించారు.






### కాళేశ్వర క్షేత్రంలో ప్రారంభమైన

# మహాశివరాత్రి ఉత్సవాలు..

- మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి భక్తుల రాక
- 200మంది పోలీసులతో బందోబస్తు..
- సుమారు లక్ష మంది భక్తులు వస్తారని అధికారుల అంచనా

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :
కాళేశ్వరం క్షేత్రంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభం కాగా సాయంత్రం ఊరేగింపు, ఎదుర్కోలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. కాగా నేడు ససాయంత్రం 4:35 నిమిషాలకు శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కళ్యాణోత్సవం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ ఉండనున్నట్లు తెలిపారు. 27న పూర్ణహుతి, ఆదిముక్తీశ్వరాలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తుల రానున్నట్లు తెలిపారు.



2 లో..

### ఏనుమాముల మార్కెట్ కు

# పోటెత్తిన ఎర్రబంగారం

- ధర పడిపోతుండటంతో రైతుల్లో దిగులు
- పడిపోతున్న మిర్చి ధర
- కోల్డ్ స్టోరేజీల్లోనే బస్తాలు



2 లో..

హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త) :
మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , ఉమ్మడి వరంగల్ బీ అర్ ఎస్ నేతలు ఏనుమాముల మార్కెట్ సందర్శించి అక్కడ మిర్చి రైతులకు మాట్లాడారు. రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద మార్కెట్ గా పేరున్న వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఎరుపెక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకురాగా.. యార్డు మొత్తం బస్తాలతో నిండిపోయింది.



# ఆ సీనియర్ మంత్రి నా అక్రమాలకు అండ





మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తులో ఎటువంటి లిఖితపూర్వక ఒప్పందాలు లేకుండా ఆయా కంపెనీలు విత్తన సరఫరా చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈవిషయంలో రైతులు కూడా బాధ్యతగా ఉండి, జాగ్రత్తపడాలని ఆ తర్వాత మాత్రమే సాగుకు సిద్ధపడాలని కూడా విజ్ఞప్తి చేశారు. విత్తన కంపెనీలు ఆర్గనైజర్లు వీళ్లవల్ల ఎవరు ఇబ్బంది పడ్డా తక్షణం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు.

**"జివర్తి బ్రాండ్‌పై" చర్యలు శూన్యమా ?**

ఇదిలా ఉంటే ఈ విచారణంతా కేవలం కంటితుడుపు చర్యేననే విమర్శలు మొదలయ్యాయి. దశాబ్దాల తరబడి కల్తీ విత్తనాలతో ప్రజలను మోసం చేస్తూ కోట్లు గడిస్తున్న ఆ ఘనుడి పలుకుబడి ముందర ఈ యంత్రాంగం మోకరిల్లుతుందేమోననే అనుమానాలు చెలరేగుతున్నాయి. ఓ సీనియర్ మంత్రి అండదండలు తనకున్నాయని, తాను ఏం చేసినా ఎన్ని అక్రమాలకు పాల్పడ్డా తనను ఎవ్వరూ ఏమీ చేయలేరంటూ అనేక చోట్ల పెట్రేగిపోతున్నారనే ఆరోపణలున్నాయి. బాధిత రైతులే చాలామంది ఈ విషయాలను చర్చించుకుంటున్నారు. నకిలీ విత్తనాలు అంటగట్టి తమకు తీరని కష్టం కలిగించిన ఈ బ్రాండ్‌పై పిడి యాక్ట్‌పెట్టి లోపలేయాలని, ఇలాంటి ఉప్పచప్పని విచారణల వల్ల ఫలితం ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వీరిమోసాల కారణంగా దాదాపు 800 మందికి పైగా రైతులు నష్టపోయారని, ఇంత సీరియస్ మ్యాటర్ ఉండగా క్రిమినల్ కేసులు పెట్టకుండా తాత్సారం చేయడంలో ఆంతర్యమేంటని నిలదీస్తున్నారు. ఈ కుంభకోణానికి తెరచాటున కొందరు అధికారులు కూడా ఉన్నారని, వారందరి భాగోతాలను బయటపెడతామంటున్నారు. ఈనేపథ్యంలో కొందరు బాధిత రైతులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,తామే స్వయంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని త్వరలో వ్యక్తిగతంగా కలిసి, తమకు జరిగిన నష్టాన్ని చెప్పుకుంటామన్నారు. అలానే ఈ దొంగ బ్రాండ్ దాష్టీకాలను కూడా ఆయనకు నివేదిస్తామని కూడా చెప్పడం గమనార్హం. చూద్దాం ఏం జరుగుతుందో, ఆర్‌డిఓ విచారణ ఎంతవరకూ అక్కరకు వస్తుందో.

## ఏనుమాముల మార్కెట్‌కు
# పోటెత్తిన ఎర్రబంగారం





మొదటిపేజీ తరువాయి

వరుసగా శని, ఆదివారం రెండు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు రావడం, సోమవారం తిరిగి మార్కెట్ ఓపెన్ కావడంతో రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకొచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 వేల బస్తాలతో రైతులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాగా, యార్డు మొత్తం ఎర్ర బంగారంతో నిండిపోయింది. కాగా ఓ వైపు మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకు వస్తున్నా.. ఆశించిన స్థాయిలో రేటు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కు దేశీ మిర్చి, వండర్ హాట్, యూఎస్ 341, డీడీ, దీపిక ఇలా వివిధ రకాల మిర్చి వస్తుండగా, దేశీ మిర్చి మినహా మిగతా ఏ రకానికీ 20 వేల గరిష్ట ధర రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

**పడిపోతున్న ధర**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చి ధరలు రోజురోజుకు పడిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి, మార్కెట్ లో పలుకుతున్న ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులంతా కుమ్మక్కై మిర్చి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ ఎగుమతులు తగ్గడమే మిర్చి ధర పడిపోవడానికి కారణమని వ్యాపారులు చెబుతుండటం గమనార్హం. కాగా గతేడాది క్వింటా మిర్చి రూ.20 నుంచి 40 వేలు పలికింది.

కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ధరలు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పంటలు సాగు చేస్తే మార్కెట్ లో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకే ధర కడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని మిర్చి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**కోల్డ్ స్టోరేజీల్లోనే బస్తాలు**

కొంతమంది రైతులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక మిర్చి తగ్గువ రేటుకే అమ్ముకుంటుండగా, మరికొందరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చుట్టూ ఉన్న కోల్డ్ స్టోరేజీలు మిర్చి బస్తాలతో నిండిపోతున్నారు. కాగా గతేడాది కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో చాలా మంది వ్యాపారుల మిర్చి బస్తాలు కూడా కోల్డ్ స్టోరేజీల్లోనే మూల్గుతున్నాయి. ఇప్పటికే దాదాపు 10 లక్షల బస్తాలకుపైగా కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండగా, అందులో 90శాతానికిపైగా వ్యాపారులే కావడం గమనార్హం. ఇదిలాఉంటే ఈసారి కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో మిర్చి ధర పెరగడం



లేదని వ్యాపారులు చెబుతున్నారు. ముమ్ముందు మరింత ధర పతనం అయ్యే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు.

# కాళేశ్వర క్షేత్రంలో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు...



కాళేశ్వర ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ

మొదటిపేజీ తరువాయి

ఉత్సవాలక్కుసుమారు లక్ష మంది భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరుగకుండా ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**కాళేశ్వరంలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగుతున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. మంగళవారం గణపతి పూజతో ఉత్సవం ప్రారంభం అయింది. సాయంత్రం ఊరేగింపు, ఎదుర్కోలు సేవ, నేడు సాయంకాలం 4.35 గంటలకు శుభానంద ముక్తీశ్వర కల్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ, 27న ఆదిముక్తీశ్వరాలయంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి త్రివేణి సంఘమంలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారిని దర్శించుకొని, రుద్రాభిషేకం పూజలు నిర్వహించుకోవాలని అర్చకుడు పేర్కొన్నారు.



కాళేశ్వరం ఈఓ మహేష్

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లను చేపట్టుతున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి ఎస్. మహేష్ తెలిపారు.. ఆలయ ఆవరణంలో చలువ పందిర్లు, తాగు నీటి వసతులు, గోదావరి తీరంలో మరుగుదొడ్లు, చలువ పందిర్లు, స్నానల శవార్లూ తదితరుల ఏర్పాట్లను చేపట్టుతున్నట్లు తెలిపారు.





# అంగరంగ వైభవంగా కృత్యమేళ

మరిపెడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



మరిపెడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్.ఎం అనంతరావు ఆధ్వర్యంలో మంగళవారం కృత్యమేళను ఘనంగా నిర్వహించారు. ఈ కృత్యమేళలతో 18పాఠశాలలు పాల్గొన్నాయి. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం, బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించారు. రిసోర్స్ పర్సన్‌లు వెంకన్న, శ్రీనివాస్, న్యాయనిర్ణేతలు ఆంగ్లంలో బయగాని రామ్మోహన్, తెలుగు మంజుశ్రీ, గణితం బాబురావు, పరిసరాల విజ్ఞానం జనార్ధనాచారిలు వ్యవహరించారు. డక్నతండా పాఠశాలా నుండి అధికంగా విద్యార్థులు పాల్గొని మొదటి బహుమతి సాదించారు. మరిపెడ పాఠశాల, తదితర పాఠశాలలో రెండవ స్థానంలో విజేతలుగా నిలిచారు. విజేతలకు షీల్డ్‌తో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ పాఠశాల ప్రధానోపాద్యాయులు అమ్మి, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

బయ్యారం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



మండలం లోని రంగాపురం ఎంపియుపిఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుర్థులే ఉపాద్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు గుగులోతు రామారావు, ఉపాధ్యాయ బృందం లింగ్య, నర్సింగరావు, రాంబాబు, మంగిలాల్, రమేష్, లక్ష్మినారాయణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది

దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని ప్రధానోపాధ్యాయులు పర్వీనా ఫాతిమా అన్నారు. మండలంలోని దేశాయపల్లి ఎంపీయూపిఎస్ పాఠశాలలో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలోకి వెళ్లి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి పలువురిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆమంచా రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితో ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నేరవేరుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగాగ వ్యవహరించిన వేణుచరణ్, పిటి నాగతేజ, ఉపాధ్యాయులు వైష్ణవి, చెర్రీ, అజయ్, శ్రీనాథ్, మిన్ను, సహానా, కావ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణి, ఇంద్రసేనారెడ్డి, అనంతరెడ్డి, రఘుపతి, ఉమారాణి, అరుణ్‌కుమార్, పాఠశాల చైర్మన్ పాసం కోమల తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మెపా

చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం ముగ్దుంపురం గ్రామానికి చెందిన చింతకాయల రాజశేఖర్ అనారోగ్య ఆర్థిక రీత్యా మంగళవారం మృతి చెందారు. మృతుడు రాజశేఖర్ భార్య సౌజన్య, పిల్లలు అభిరామ్, సిరిలు రోదిస్తున్న ఆర్తనాదాలు గ్రామస్తులు కంటతడి పెట్టించాయి. రాజశేఖర్‌కు ఉండడానికి ఇల్లులేక ముదిరాజ్ సంఘం భవనంలోనే గత కొన్ని రోజులుగా తలదాచుకుంటున్న విషయం అందరికి బాధ కల్పించిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ఆధ్వర్యంలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యధర్శి పెండ్యాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

నెక్కొండ మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్నతండ మాజీ సర్పంచ్ బానోతు రవి తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలలో పెండింగ్ ఉన్న బిల్లులను చెల్లించాలని వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోతు యాకుబ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి కల్పనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ చెక్కుల చెల్లింపులు ఫిబ్రవరి 2024 నుండి నేటీ వరకు ప్రభుత్వం నుండి నిధుల విడుదల కావడం లేదన్నారు. కావున గ్రామ పంచాయతీల నిర్వహన భారం పంచాయతీ కార్యదర్శులపై పడిందని గత సంవత్సరకాలం నుండి ట్రాక్టర్ నిర్వహనకి డీజిల్, ట్రాక్టర్ రిపేరు, త్రాగునీరు పైపుల లీకేజీ మరమ్మత్తు, గేట్ వాల్, హ్యాండ్ పంపు, మోటార్ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ భారంగా మారిందన్నారు. కావున ఫిబ్రవరి 28లోపు పెండింగ్ చెక్కుల చెల్లింపులు, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ వరంగల్ జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, అసిసోయేషన్ అధ్యక్షులు పోలు రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్, వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక చెక్ పోస్టులు తనిఖీ

**తాసిల్దార్ నాగరాజు**

నరసింహుల పేట, ప్రభాతవార్త



మండలంలోని ఆఖీరు వాగు ప్రాంతములైన జయపురం కౌశల్యదేవిపల్లి రామన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్పోస్టులను మంగళవారం తాసిల్దార్ నాగరాజు తనిఖీ నిర్వహించి సిబ్బంది వసతులను అడిగి తెలుసుకుని వారికి టార్చిలైట్ అందించి అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని మూడు గ్రామాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో షిఫ్టు మాదిరిగా ఉదయం ఒకరు సాయంత్రం ఒకరు చొప్పున సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్ ఐ అఖిల్ సిబ్బంది వెంకట్ నారాయణ రాంబాబు బాలరాజు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులే విద్యార్థులైన వేళ

నరసింహుల పేట, ప్రభాతవార్త



నరసింహుల పేట మండలం పెద్దనాగారం ఎంపీపీ ఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధనలు అందించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వివరించి తోటి విద్యార్థులకు చక్కని విద్యాబోధన అందించిన పట్ల వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జానకి సుమన్ విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు బాలాజీ రవి, సిఆర్పి నాగేశ్వరరావు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా డీఈవోగా నిహారిక ఎంఈఓ గా బిందు హెడ్మాస్టర్ గా జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంతలో నీటి తొట్లు ఏర్పాటు

నరసింహుల పేట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రతి శనివారం నిర్వహించే వారసంతలు గొర్రెలు మేకల నీటి దాహం తీర్చేందుకు మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీటితోట్లను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంతలో వ్యాపారులకు పశువులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కారోబార్ రమేష్ సిబ్బంది రమేష్ నరేష్ వెంకన్న నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు బైక్‌దొంగల అరెస్ట్

**-ఎస్సై సతీష్**

మరిపెడ, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:



ఇద్దరు బైక్ దొంగలను అరెస్ట్‌చేసి తొర్రూరు కోర్టుకు తరలించినట్లు మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు. వారు వివరాలు వెల్లడిస్తూ మంగళవారం ఉదయం మున్సిపాలిటి కేంద్రంలో తన సిబ్బందితో కార్గిల్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని చాకచక్యంగా పట్టుకొని విచారించగా తాళం వేయని స్పెండర్ ప్లస్ రెండు బైక్‌లను దొంగలించినట్లు ఒప్పుకున్నారు. అందుకు బాద్యులైన మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్, చందా సాయిబాబాలను అరెస్ట్ చేసి తొర్రూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## ముస్తాబైన శివాలయం

మరిపెడ, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో శివాలయాలను అంగరంగ వైభవంగా అలంకరించారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామశివారు ఎదుల్ల గుట్టపై నిలిచిన అగస్తేవ్వర స్వామి ఆలయాన్ని ఆలయ నిర్వహకులు రంగురంగుల విద్యుత్‌కాంతులతో, మామిడి తొరణాలతో అలంకరించారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఆలయంలో క్యూలైన్ల కోసం బారికెడ్‌ల ఏర్పాటు, త్రాగునీటి వసతి, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దులో ఈ ఆలయం ఉండడం వలన భక్తులు అధికసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భారీ ఏర్పాట్లు చేశారు. గత యేడాది కంటి ఈ యేడాది భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని నిర్వహకులు తెలిపారు.

## ద్విచక్ర వాహనం చోరి కేసులో వ్యక్తి అరెస్ట్

మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనం చోరి కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ ఎస్సైలు శివ, విజయ్‌కుమార్‌లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కురవి మండలం నారాయణపురం ధరావత్‌తండాకు చెందిన బావ్‌సింగ్ అనుమానాస్పదంగా కనిపించడంతో అతని పట్టుకొని విచారించగా ద్విచక్ర వాహనం చొరిచేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకొని అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మతిస్థిమితం లేని యువతికి అండగా సఖి

మల్హార్ రావు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని కొండం పేట గ్రామపంచాయతీ పరిధిలో వస్త్రాలు లేకుండా తిరుగుతున్న మతిస్థిమితం లేని మహిళను సఖి కేంద్రానికి తరలించడం జరిగిందని సఖి సిఏ గాయత్రి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సఖి మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ కు మండలానికి చెందిన రాజబాబు అనే రిపోర్టర్ సమాచారం ఇవ్వడంతో మహాదేవపూర్ సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మరియు అంగన్ వాడి టీచర్ కళ్యాణి ద్వారా మతిస్థిమితం లేని మహిళకు బట్టలు వేయించి ఆమెను స ఖి సెంటర్ తీసుకు తరలించడం జరిగిందని రావడం జరిగిందని ఆమె తెలిపారు. మానసిక పరిస్థితి బాగా లేని బాధిత మహిళకు భోజనం పెట్టించి మా సిబ్బంది ద్వారా స్నానం చేపించి ,కొత్త బట్టలు వేసి సఖి సెంటర్లో షెల్టర్ ఇచ్చి నిదానంగా ఆమె వివరాలను కనుక్కోవడం జరిగింది. ఆమె పేరు పులి సంధ్య రాణి 36 సంవత్సరాలు తండ్రి అంకుస్ అని కాటారం గ్రామం అని చెప్పగా కాటారం ఎస్సై అభినవ్ సహాయంతో బాధిత మహిళ పూర్తి కుటుంబ వివరాలను సేకరించి కాటారంలోని తన ఇంటికి తీసుకువెళ్లి బాధితురాలు తండ్రి అంకుష్ కు మరియు బాధిత మహిళ సంధ్యారాణిని ...అక్క బావ స్వరూప రాణి, పోషం కి అప్పగించి ఆమెను వదిలేయకుండా హాస్పిటల్లో చేర్పించి మంచి వైద్యం అందించవలసిందిగా వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి అవసరమైతే సంధ్యారాణికి వైద్యం కోసం సఖి సెంటర్ నుండి మేము సహాయ సహకారాలు అందిస్తామని సంధ్యారాణి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ సరిత, మల్టీపర్పస్ సుమలత పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ అధికారిని శ్రీజ

మల్హార్ రావు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిని బొల్లంపల్లి శ్రీజ ఎరువులు, పురుగుమందుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు, పురుగుమందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, రైతులకు ఈపాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. అదేవిధంగా ఎరువులను ఎమ్మార్పీ ధరకు మించి విక్రయిస్తే నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తప్పవని, రైతులు పురుగుమందులు కొనుగోలు చేస్తేనే యూరియా విక్రయిస్తామనే నిబంధనలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు కొనుగోలు చేసిన పురుగు మందు యొక్క పూర్తి వివరాలు, మోతాదు వివరిస్తూ రసీదు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికా రులు పృధ్వి, శిరీష, అనుష మరియు మండల డీలర్లు పాల్గొన్నారు.

## శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్..

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదినం సందర్భంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో పాల్గొనియువజన కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతు..గత30 సంవత్సరాలుగా దుద్దిళ్ళ కుటుంబం నియోజకవర్గానికి ఎనలేని సేవలను అందిస్తూ నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అని హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి

### టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ .. సిఎం రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులతో విన్నపం

మల్హార్ రావు , ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రమైన తాడిచెర్ల లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో టియూఎఫ్ ఫోరం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తలపెట్టిన పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా నాయకులు తాడిచెర్ల పోస్టుఫీస్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడాతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫించన్ ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కెటాయించాలని ఉచిత బస్సు, ట్రైన్ పాసులివ్వాలన్నారు. గత ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మానిఫేస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకుని హామీలను వెంటనే నెరవేర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, నాయకులు కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమోళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య, జునగరి పద్మ, ముద్దుల విజయ, కుర్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చాక్ పీసులపై 109 శివలింగాలు..

### 10గంటల పాటు శ్రమించిన వైనం..

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గిరిజన బాలుర గురుకుల కళాశాల చిత్రకళా ఉపాధ్యాయుడు సూక్ష్మ కళా కారుడు ఆడపు రజనీకాంత్ చాక్ పీస్ లపై 109 శివలింగాలను చేశారు. సుమారు 10 గంటల పాటు శ్రమించి తయారు చేశాడు. ఒకసెంటీమీటర్ ఎత్తు ఉన్న మరియు ఒక సెంటీమీటర్ వెడల్పున్న శివలింగాలను గుండు పిన్ను సహాయంతో సుమారు 10 గంటల పాటు శ్రమించి స్కల్పరింగ్ ఆర్ట్ ద్వారా తయారు చేసి ప్రజలకు తన సూక్ష్మకళ ద్వారా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపాడు. చాక్లెట్ తో పాము, పెన్సిల్ గ్రాఫైట్ పై 4 మిల్లీ మీటర్ల ఎత్తు ఉన్న శివలింగం, క్యారెట్ తో, బంగాళ దుంపతో వివిధ ఎత్తులతో శివలింగాలను కార్వింగ్ ఆర్ట్ ద్వారా తయారుచేసినట్లు రజనికాంత్ తెలిపారు. ఇంతకు మునుపు చాక్ పీస్ లపై వివిద ఆకృతు లను గీసి తెలుగుబుక్ .ఆప్ రికార్డు, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు . ఆర్ఎస్ఆర్ వరల్డ్ రికార్డు తో పాటు సృజనపుత్ర, కళారత్న, ఉత్తను కళాకారునిగా పలువురి ప్రముఖుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

క్యాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా ప్రచారం చేసారు. ఈ సందర్బంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ... మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ఈ కళాశాల ఏర్పడిందని, భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ అవుతుందని, కళాశాలకు సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలాగా కృషి చేస్తాం అన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో వూట్కూరి నరేందర్ రెడ్డికీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, సిబ్బందిని మరియు బోధ నేతరా సిబ్బందిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరంపల్లి గ్రామపంచాయతీలో యువజన కాంగ్రెస్ మిత్రుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐటీ శాఖ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ..శ్రీనుబాబు బలపరిచిన ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ..వూట్కూరి నరేందర్ రెడ్డి (ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్)కి మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్ రెండు పై వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్స్ ని అభ్యర్థించిన్నట్లు పేర్కొన్నట్లు ప్రకటించారు. ప్రచార కార్యక్రమంలో శంకరంపల్లి తాజా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు వితరణ

భూపాలపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండల పరిషత్ ఉన్నత పాఠశాల కొర్లకుంట పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 33 మంది విద్యార్థులకు రాజశేఖర్ గారు ఎంతో ఔదార్యముతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టి అందించుకొను రాత పుస్తకాలు, కంపాస్ బాక్సులు పెన్నులు పెన్సిళ్లు రబ్బర్లు స్కేలు తదితర వస్తువులను వారి సొంత ఖర్చులతో సుమారు పదివేల రూపాయల విలువైన పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష అధ్యక్షత వహించగా సమన్వయకర్తగా కుసుమ కృష్ణమోహన్ వ్యవహరించారు. మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి దస్తూరిని కలిగి ఉండాలని దస్తూరి నోటు పుస్తకాలు రాయడం ద్వారా వస్తుందని ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. విద్యార్థులకు ఆటపాటల ద్వారా గుణాత్మక విద్యను అందించాలని విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత విద్యావంతులుగా మారి గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సమ్మయ్య, మోనిక, స్వాతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ బాపు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతమైన శివుని రేయి మహాశివరాత్రి నేడు మహాశివరాత్రి

(పరకాల ప్రభాత వార్త )

అద్భుతమైన శివుని రేయి మహాశివరాత్రి, భారతదేశ ఆధ్యాత్మికతలో ఎంతో ప్రముఖమైంది. ప్రతీ సందర్భానికి ఒక పండుగ ఉంది. కానీ మహాశివరాత్రికి మాత్రం ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. ప్రతీ చాంద్రమాస మాసంలోని 14వ రోజు లేదా అమావాస్యకు ముందు రోజుని శివరాత్రి అంటారు. పంచాంగ సంవత్సరంలో వచ్చే పన్నెండు శివారాత్రులలో ఫిబ్రవరి మార్చి నెలలో వచ్చేదానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ రాత్రి, భూమి ఉత్తర అర్ధగోళం ఎటువంటి స్థితిలో ఉంటుందంటే, మనిషిలోని శక్తి సహజంగానే ఉప్పొంగుతుంది. శివరాత్రి రోజున ప్రకృతి మనల్ని ఆధ్యాత్మిక శిఖరానికి నెడుతుంది. దీనిని ఉపయోగించుకోవడానికే, ఈ సంస్కృతిలో రాత్రంతా శివరాత్రి జరిపే ఈ పండుగను నెలకొల్పారు. మనం తెల్లవారు జాగారం చేసి మన వెన్నెముకను నిటారుగా ఉంచడం ద్వారా ఇలా శక్తులు సహజంగా పైకి ఎగిసిపడడానికి సహకరించవచ్చు. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంతో ప్రముఖమైనది. కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో ఆవశ్యకం. కుటుంబ పరిస్థితులలో నివసించేవారు, మహాశివరాత్రిని శివుని పెళ్లిరోజుగా చూస్తారు. ప్రాపంచిక లక్ష్యాలతో ఉన్నవారు, ఈ రోజును శివుడు తన శత్రువులందరినీ జయించిన రోజుగా చూస్తారు. కానీ సన్యాసులకు మాత్రం ఈ రోజు ఆయన కైలాష పర్వతంతో ఒకటయిన రోజు, ఆయన పరిపూర్ణ నిశ్చలత్వంతో, పర్వతంలా అయిపోయాడు. కానీ యోగ సంప్రదాయంలో శివుణ్ణి దేవుడిగా భావించరు,యోగ శాస్త్రానికి మూలకారకుడైన ఆదియోగి లేదా ఆది గురువుగా చూస్తారు. ధ్యానంలో ఎన్నో వేల సంవత్సరాలు ఉన్న తరువాత ఒకరోజు ఆయన పూర్తిగా నిశ్చలుడయ్యాడు. ఆ రోజే మహాశివరాత్రి, ఆయనలోని అన్ని కదలికలు ఆగిపోయి సంపూర్ణంగా నిశ్చలుడయ్యాడు. అందుకనే మహాశివరాత్రిని సన్యాసులు నిశ్చలత్వానికి ప్రతీకమైన రాత్రిగా చూస్తారు. నేడు జంట నగరాలలోని వాడవాడల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కళకళలాడుతూ కనిపిస్తాయి. ఆలయ అర్చకులు శివుడికి మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకాలు, క్షీరభిషేకాలు, బిల్వ పత్రాలతో పూజలు నిర్వహిస్తారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కుంకుమేశ్వర ఆలయం

(పరకాల ప్రభాత వార్త )

మహాశివరాత్రి పర్వదినం కోసం పరకాల పట్టణంలోని అతి పురాతనమైన భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయం ముస్తాబయింది. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు మహా రుద్రాభిషేకం జరగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ తెలిపారు. అనంతరం భక్తుల చేత అభిషేకాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. రాత్రి 9 గంటలకు శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం భజన, జాగరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అర్ధరాత్రి 11. 40 గంటల నుండి 12:30 గంటల మధ్య ఉద్భవలింగ అభిషేక కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో జరగనున్న రుద్రాభిషేకం, అభిషేకం, భవాని కుంకుమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. చారిత్రికమైన ఆలయం ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు కాకతీయుల కాలంనాటి చారిత్రికమైన చరిత్ర కలిగిన శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయం ఒకటి. దశాబ్దాల పాటు భక్తులచే పూజలు అందుకుంటున్న కుంకుమేశ్వర ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది. అటువంటి చరిత్ర కలిగిన శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు తెలిపారు. శివరాత్రికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహం పొందాలని కోరుతున్నట్టు తెలిపారు. స్వామివారికి అభిషేకం చేసినట్లయితే కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో కమిటీ నియమ నిబంధనలు పాటిస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జాగరణకు వచ్చే పిల్లలు, పెద్దలను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



## దుర్గమ్మ తల్లి దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలి. గణేష్ కుంట తండా

రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 25

రాయపర్తి మండలంలోని గణేష్ కుంటా తండాలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి పండుగ లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గణేష్ కుంటా తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి



పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.భక్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది, కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుంది. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అన్ని పారశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిని డి.వాసంతి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఫిబ్రవరి 25:

ఈనెల 28 న 2025 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలల్లో " వికసిత భారత్ కోసం సైన్స్ మరియు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" గా ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1928 వ సంవత్సరంలో సర్ సి.వి.రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ ను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగావిద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాటిస్తారు. వివిధ సైన్స్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ మరియు స్థానికుల సహకారంతో ప్రోత్సాహకాలు, బహుమతులు అందించాలని సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టవలసిన కార్యక్రమాల వివరాలు : వ్యాసరచన, సైన్స్ క్విజ్, సైన్స్ సెమినార్, చిత్రలేఖనం, సైన్స్ పుస్తక ప్రదర్శన, సైన్స్ పరికరాల ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు, సైన్స్ బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన, ప్రాజెక్టుల ప్రదర్శన శాస్త్రవేత్తలపై ఉపన్యాసాలు, విజ్ఞానమేళ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి ని 9490112848 ద్వారా సంప్రదించాలని సూచించారు.

## నా కొడుకు పెండ్లికి పిలుపు

### ఎమ్మెల్యేకు మాజీ కౌన్సిలర్ ఆహ్వానం

పరకాల ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ దంపతుల కుమారుడు మార్క అభినయ్ గౌడ్ వివాహానికి మంగళవారం వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. మార్చి 2వ తేదీన కరీంనగర్ లో జరిగే వివాహ ఆహ్వాన పత్రికను ఆ దంపతులు అందించారు. పరకాలకు చెందిన వారు ఉమ్మడిగా ఒకే సమయంలో ఆహ్వానిత అతిథులకు కరీంనగర్ ప్రాంతంలోని ఆల్గునూరు సమీపాన గల వరంగల్, కరీంనగర్ రహదారిలోని లక్ష్మినర్సింహా కన్వెన్షన్ లో విందు వివాహ అనంతరం ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ , మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఏకు రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## తండ్రిని చంపిన తనయుడు

ఐనవోలు,ప్రభాతవార్త

కన్న కొడుకు కాలయముడై క్షణి కావేశంతో జన్మనిచ్చిన తండ్రిని కానరాని లోకాలకు పంపిన సం ఘటన మండలంలోని పున్నేలు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన కథనం మే రకు పున్నేలు గ్రామానికి చెందిన మామునూరి భాస్కర్(52) ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడేవాడు.ఈ నేపథ్యంలో సోమ వారం ఆయన మద్యం సేవించి రాత్రి 9 గంటలకు తన భార్యను బూతులు తిడుతూ గొడవ పడు తుండగా ఆయన ఇద్దరు కుమా రులు అడ్డుపడడంతో వారిని సైతం బూతులు తిట్టి నెట్టు వేసి మీ అం తు చూస్తానని అనడంతో చిన్న కు మారుడు మామునూరి అరుణ్ ఇం ట్లో కెళ్ళి కత్తి తీసుకువచ్చి ఆవేశం తో తన తండ్రిని చాతి ఎడమవైపు బలంగా పొడవడంతో తీవ్ర రక్త స్రా వంతో ఒక్కసారిగా కిందపడిపోయా డు.అక్కడే ఉన్న ఆయన భార్య,పె ద్ద కొడుకు వెంటనే హుటాహుటిన ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.ఈ మేర కు మృతుడి పెద్ద కొడుకు మాము నూరి అన్వేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శివరాత్రి వేళ బగ్గుమన్న పండ్ల ధరలు

పరకాల ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త )

మహాశివరాత్రి సందర్భంగా వివిధ రకాల పనులకు మంచి గిరాకీ ఉండడంతో వాటి ధరలు బగ్గుమంటున్నాయి. శివరాత్రిని పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులు సాయంత్రం దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించిన తర్వాత పనులు తినడం ఆనవాయితీ. దీంతో తప్పనిసరిగా పండ్లు కొనుగోలు చేయాల్సి ఉండగా ధరలు మాత్రం చుక్కల నంటాయి. ఇదే అదునుగా పండ్ల వ్యాపారులు ధరలు పెంచి విక్రయిస్తూ రెండు చేతుల దండుకుంటున్నారు. పండగ సందర్భంగా గిరాకీ అధికంగా ఉండడంతో పరకాల పట్టణంలో పండ్ల వ్యాపారులు పోటీపడి మరి విక్రయిస్తున్నారు. పండ్ల ధరలను పరిశీలిస్తే ద్రాక్ష కిలో 100 రూపాయలు పుచ్చకాయలు 120 నుంచి 150 రూపాయలు, కర్బుజా వంద నుంచి 120 రూపాయలు, అరటి పండ్లు డజను 60 నుంచి 70 రూపాయలు, సంత్రాలు ఒకటిరూ.20 ఆపిల్ రూ. 30 చొప్పున విక్రయించారు. పండుగ రోజు ఉపవాస దీక్ష చేసే వారికి తప్పనిసరిగా పనులు అవసరము ఉండడంతో ధరలు ఎంత ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేసినట్లు భక్తులు తెలిపారు. ఏది ఏమైనా ఇంత మంచి సమయం మించితే దొరకదు అనే విధంగా ఇష్టానుసారంగా వ్యాపారులు వ్యవహరించాలని భక్తులు చెప్పారు.



# ములుగు వార్త

## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**టి ఎస్...వీ**

**టీఎస్‌జేయు ఆధ్వర్యంలో**

**జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద**

**బీమా పత్రాలు అందజేత..**



*ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరియు విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గుండ్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి, చల్లూరి మహేందర్ పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా రామప్పకు బస్సులు

**డిపో మేనేజర్ జోత్స్న**

*ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :26*



బుధవారం రోజున శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ రామప్పకు బస్సు సౌకర్యాలను హనుమకొండ నుండి రామప్పకు ఉదయం 6.30 గంటల నుండి ప్రతి గంటకు ఒక బస్సు ను అలాగే ములుగు నుండి రామప్పకు మధ్యాహ్నం 14.30 నుండి , 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న గారు తెలిపినారు. అంతేకాకుండా భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సు లను నడుపడానికి సిద్ధముగా ఉన్నట్టు తెలియజేసినారు.

## పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాండి

**బీజేపీ మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు**

*ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*



వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికల్లో పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి ములుగు మండల అధ్యక్షులు రాయంచ నాగరాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని ములుగు, బండారుపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయంచ నాగరాజు మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని సీరియల్ నెంబర్ 1 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను చట్టసభలో లేవనెత్తగలుగుతారు అని, ప్రస్తుతం ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను చట్టసభలో మాట్లాడగలుగుతారు అని, నేడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యావంతులను కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, బీజేవైఎం నాయకులు అప్పాని సురేష్, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా.

*మంగపేట ఫిబ్రవరి25, ప్రభాతవార్త.*



మంగపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి మేనక అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా జడ్పీహెచ్ఎస్ మల్లూరు పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి రఘు, ఎంపీపీ ఎస్ మంగపేట పాఠశాల ఉపాధ్యాయురాలు అంజువా వ్యవహరించారు పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా వి అక్షర ఎంఈఓ గా తేజస్విని డీఈవోగా అరవింద్ ఆర్డీఓగా ఎస్కే సమీర్ రాజా ఎమ్మెల్యేగా ఎస్కే రషీద్ మినిస్టర్ గా ఎస్కే నాజరీన్ కలెక్టర్గా కే కావ్య ఎమ్మార్వో గాడి చరణ్ కుమార్ అటెండర్లుగా ప్రశాంత్ మరియు అబ్దుల్ వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## మామిడితోట తగులబెట్టి నదుండగులు,,,,!!

**నాబార్డు సాయాన్ని నాసనం చేసిన ఉదంతం**

**చేతుల కష్టం బుగ్గిపాలైన వైనం**

**కల కలం రేపిన మామిడితోట దుర్ఘటన**

**ఒడ్డుగూడెంలో జరిగిన దుర్ఘటన**

*తాడ్వాయి(ప్రభాతవార్త(24ఫిబ్రవరి)*



మనాబార్డు సాయంతో కాయ కష్టం తో పెరిగిన మామిడితోటను గుర్తుతెలియని దుండగులు తగుల బెట్టిన దుర్ఘటన కలకలం రేపింది. మండలంలోని ఒడ్డుగూడెంకు చెందిన చేల చిన్నఎర్రయ్య, కుటుంబ సభ్యులు గ్రామానికి సమీపంలో గల పోడుమి 5 ఎకరాల్లో నాబార్డ్ అధికారులు మామిడి మొక్కులు ఇచ్చారు. 350 మొక్కలను ఎకరానికి 70 మొక్కల వంతున నాటామన్నారు. 2021 లో నాటిన మామిడి మొక్కలు పెద్దయి కాత సమయానికి వచ్చాయన్నారు. వచ్చే ఏడాది ఎకరానికి లక్ష ఆదాయం వచ్చేవిధంగా తోటపెరిగిందని తెలిపారు. మంగళవారం తోటవద్దకు వెళ్లిచూడగ, మామిడి మొక్కలు కాలబెట్టి తోటంతా తగులబెట్టి కాలుపోయి ఉన్నదన్నారు. అందేకాకుండా తోటకు నీళ్ల పెట్టె 5 విద్యుత్ మోటర్లు కాలిపోయాయన్నారు. గుడిసె కూడకాలిపోయింది. నీటిని సరఫరాచేసె 300 పైపులు కాలిపోయాయి. సోలార్ పెన్సింగు బాక్స్ కూడ మంటల్లో కాలిపోయింది. దారుణమైన దుర్ఘటన కు దుండగులు ఒడిగట్టారని చేల చిన్నఎర్రయ్య, కుటుంబసభ్యులు తెలిపారు. సుమారుగ 5 లక్షలదాక నష్టం వాటిల్లిందని. బాధిత కుటుంబం బోరున విలపించ సాగింది. పోలీసులు విచారన చేసిచర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఆరుగాలం కుటుంబం అంతా కష్టపడినామని తెలిపారు. కాతకు వచ్చిన మామిడి తోట దుండగులు తగులబెట్టి మాపొట్టగొట్టారని, ఏమని చెప్పుకోవాలి, మాబాధను అంటూ ఎర్రయ్య కుటుంబం కన్నీటిపర్యం అయింది.

## బస్సువేళలు తెలిక ప్రయణికులు అవస్థలు,,!!

*తాడ్వాయి(ప్రభాతవార్త(25ఫిబ్రవరి)*



బీరెల్లిబయ్యారం బస్సు ప్రయణికులకు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. ప్రతీరోజు బయ్యారం నైట్ హల్టుపోతుంది. కాటాపురంకు ఉదయం 6,30 చీకట్లనె వస్తుంది. 7,30 వచ్చెబస్సు గంటముందుగా వెల్లుతుంది. కాటాపురం పరిదిగ్రామాల ప్రయణికులు బస్సు అందక, మరలబస్సు లేక తొమ్మిది గంటలదాక వేచిసూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని మాజి మండల కో అప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, పాలకుర్తి బాబు, సి ఐ టి యు సి మండల నాయకుడు కమ్మశీను పలుగ్రామాల ప్రజాప్రతినిధులు పలుదఫాలుగ ఆరోపిస్తున్నారు. డిపో మెనెజర్ పరిగనలోకి తీసుకుని ఈవిషయాన్ని పరిశీలించి బీరెల్లి బయ్యారం బగనుల ప్రయణికులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ములుగు సన్రైజర్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా

## ఎస్ ఎస్ సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు**

**డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యహాజరైన హైకోర్టు మాజీ ఏజీపీ గౌతం**

**కుమార్, డీఎస్ఓ జయదేవ్, డాక్టర్ పోరిక రవీందర్**

*ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*



విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా చేసుకొని చదువులో గొప్పగా రాణించి ప్రయోజకులు కావాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి ములుగు పట్టణంలోని సన్రైజర్స్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు, పాఠశాల ఐదవ వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ ఏజీపీ గౌతమ్ కుమార్, జిల్లా విద్యాశాఖ డిఎస్ఓ అప్పని జయదేవ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పోరిక రవీందర్, ఎండి ఫిజీషియన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైన సమావేశంలో డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ సరాసరి వంద సంవత్సరాల జీవితంలో మొదటి ఇరవై ఐదు సంవత్సరాలు కష్టపడి చదువుల్లో రాణించినట్లయితే మిగతా డెబ్బై ఐదు సంవత్సరాలు హ్యాపీగా జీవించవచ్చని, మొదటి 25 సంవత్సరాలను ఎంజాయ్ గా తీసుకుంటే మిగతా 75 సంవత్సరాలు కష్టపడాల్సి వస్తుందని కాబట్టి విద్యార్థులు ఒక ప్రణాళికతో, పట్టుదలతో ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. పరీక్ష హాల్లోకి పోయేముందు ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోవాలని చక్కనైన రైటింగ్ స్కిల్స్ తో పేపర్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. మనం తలుచుకుంటే ఏది కష్టమైంది కాదని కష్టాన్ని ఇష్టంగా భావిస్తే అన్ని సులభమేనని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవిస్తూ వారి ఆశీస్సులతో ముందుకెళ్లాలని అలాంటివారే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయబృందాన్ని, సిబ్బందిని అభినందించారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు చేసిన పాదపూజ కార్యక్రమం గొప్ప అభినందన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, ఎన్హెచ్ఆర్సి సోషల్ మీడియా టీం కోడిపాక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోగిల మహేష్, విద్యాశాఖ ప్రతినిధులు విక్రమ్ కుమార్, అంగోతు రాజు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్దన్, పాఠశాల ఫౌండర్ భరత్ కుమార్, మాజీ వీఆర్ఓ సూరయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతో అలరించాయి. 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చేసిన పాదపూజ కార్యక్రమం ఎంతో ఎమోషన్, ట్రెడిషన్ గా ముచ్చట గొలిపిందని పలువురు అతిథులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యా సంస్థలో నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

# పాత ఇసుక పాలసీ విధానాన్నే కొనసాగించండి

**ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో కలెక్టర్ కోరిన సహకార సంఘాలు.**

**పాత విధానాన్నే కొనసాగించాలని కలెక్టర్ కి వినతి..**

**కాంట్రాక్టర్ విధానాన్ని తెస్తే ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందనీ ఆవేదన...**

**సీనరేజ్ నిధులు స్థానిక సంస్థలకు కేటాయించాలి..**

*ములుగు జిల్లా ప్రభాత వార్త,*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీలో షెడ్యూల్ చట్టాలకు లోబడి ఉండాలని పరస్పర గిరిజన సహకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, ముర్రం రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ ఇసుక సొసైటీ అసోసియేషన్ నాయకులు ముర్రం రామలక్ష్మి, వాసం రజిని, సభక కుమారి, పద్మ, అన్ని సంఘాల సభ్యులు కలెక్టర్ దివాకర టి.ఎస్ ని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. పాత ఇసుక పాలసిని కొనసాగించాలని కలెక్టర్ కి వారు వినతిపత్రం అందజేశారు. కొత్త విధానంలో కాంట్రాక్టర్ ని తెస్తే ఆదివాసీ ఇసుక సొసైటీలు నిర్వీర్యం అవుతాయని నాయకులు తెలపడం జరిగింది. ఆదివాసీ సంఘాలకు మైనింగ్ నిర్వహణ ఇవ్వడం కారణంగా ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సీనరేజ్ నిధులను డిఎంఎఫ్టి కి కేటాయించడం సరికాదన్నారు. మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి నిలిచిందన్నారు. సీనరేజ్ నిధులను స్థానిక గ్రామపంచాయతీలకు కేటాయించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరుల పట్టా భూముల్లో మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని పేర్కొన్నారు. సొసైటిలకు జీతభాత్యాలుగా షేర్ క్యాపిటల్ ప్రతి కిబిక్ మీటర్ కి మూడు రూపాయలు చెల్లించాలని అన్నారు. క్యూబిక్ మీటర్ కి ఇస్తున్న 220 రూపాయలు సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 500 రూపాయల వరకు పెంచాలని కోరినారు. డంపింగ్ యార్డ్ కి యాభై వేలు చెల్లించాలన్నారు. కలెక్టర్ దివాకర టి.ఎస్ స్పందిస్తూ షెడ్యూల్ ప్రాంతంలో ఇసుక విధానంలో ఎటువంటి మార్పులు ఉండకపోవచ్చు అన్నారు. గిరిజన చట్టాలకు అనుగుణంగానే ఉంటుందని సొసైటీ సభ్యులకు వివరించారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తానని తెలిపారు. గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగదు అన్నారు. డీసీఎస్ఓ సర్దార్ సింగ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన రెండు వందలమంది ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## వార్తకథనానికి స్పందన

**అన్నారంలో తాగునీటి సౌకర్యం!!**

**తాగునీటికి అల్లాడిన50 కుటుంబాల ప్రజలు**

**పెరిగిన వేసవి ఎండలకు గోస**

*తాడ్వాయిప్రభాతవార్త(25ఫిబ్రవరి) ,*



మండలం లోని అన్నారంలో తాగునీటికి గోస ఏర్పడింది. గ్రామస్తులు గొత్తెకోయలు చాలారోజులు ఇబ్బందులు పడ్డారు అన్నారం గ్రామం తాడ్వాయి వెళ్లె ప్రదాన రోడ్డుకే ఉంటుంది. అయినప్పటికి రాజకీయనాయకులు, గాని ప్రజాప్రతినిదులు, గాని అన్నారం గ్రామస్తులు మోర ఆలకించలేదు. గిరిజనసంఘం మండల నాయకుడు దుగ్గి చిరంజీవి గ్రామాన్ని సందర్సించగా, ఈవిషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. వార్తదినపత్రికలో ఆదివారం కథనం ప్రచురితం అయింది. స్పందించిన అధికారులు అన్నారాన్ని బోర్ మోకానిక్ సందీప్ సందర్సించి బోర్ మర్మత్తులు చేపట్టారు. మంగళవారం తాగునీటిసౌకర్యం కల్పించారు. అన్నారం గ్రామస్తులు, గిరిజన సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 50 ఇండ్లప్రజలకు తాగునీటి సౌకర్యం కలగడం సంతోషంగా ఉందంటున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*రేగొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*



ఇటీవల చెరువులో పడి మృతి చెందిన మత్స్య కార్మికుడు పోలు ఒదేలు కుటుంబాన్ని శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ పరామర్శించారు. మండలంలోని కొడవటంచ గ్రామానికి చెందిన మత్స్య పరిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోలు ఒదేలు పది రోజుల క్రితం చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశత్తు మృతి చెందాడు. కాగా శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ రమేష్ ఒదేలు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రూ 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఒదేలు చెరువులో పడి మృతి చెందడం చాలా దురదృష్టకరమని అన్నారు. వారి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, వివిధ గ్రామాల మధ్య సహకార సంఘం అధ్యక్షులు శంకర్, మహేందర్, పిట్టల రమేష్, గణపురం యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, యూత్ నాయకులు వంశీ, స్వామి, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం

**-రూ.9.23లక్షలతో బ్రేకర్ ఏర్పాటు**

**-విద్యుత్‌శాఖ ఎస్.ఈ జె.నరేష్**

*మరిపెడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని విద్యుత్‌శాఖ ఎస్.ఈ జె.నరేష్ అన్నారు. మంగళవారం ఎల్లంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ వీరారం గ్రామానికి రూ.9.23లక్షలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక బ్రేకర్‌ను స్విచ్ ఆన్‌చేసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్నగూడూరు మండలంలోని విస్సంపల్లి, తుమ్మలచెరువుతండా, మరిపెడ మండలం వీరారం, బోట్యతండా గ్రామాలకు ఒకటే బ్రేకర్ ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడేదని దాంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. వారి అభ్యర్థన మేరకు వీరారం గ్రామానికి రూ.9.23లక్షలు వెచ్చించి సపరేట్‌గా బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రెండుగ్రామాలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని పలు విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ డిఈ సునితాదేవి, తొర్రూరు డి.ఈ మధుసూదన్, మరిపెడ ఇంచార్జ్ ఏడిఈ, ఎల్లంపేట ఏఈ బి.అజయ్, ప్రొడక్షన్ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి, డిఈ విద్యాసాగర్, చిన్నగూడూరు ఏఈ నవ్య, ఎల్లంపేట సబ్‌ఇంజనీర్ రుబీనా, లైన్‌మెన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి జాతరకు సర్వం సిద్ధం

*కురవి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతరకు సర్వం సిద్ధంచేసినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో తహశీల్దారు సునిల్‌కుమార్, ఎంపిడివో కోట వీరబాబులతో కలసి వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాన్ని 15సెక్టార్‌లుగా విభజించి శానిటేషన్‌తో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వీలుగా బారికేడ్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. విఐపి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షిచేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రత్యేకంగా ఎల్‌ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు రక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఆలయ కమిటీకి సహకరించాలని కోరారు.

## ఏటూర్‌నాగారం వార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన కార్యక్రమం

*ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు, కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రవేశపెట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ఎస్బిఐ బ్యాంక్ వారి సహకారంతో మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా బి రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయ ప్రకాష్ ఎల్డిఎం (ములుగు జిల్లా) ప్రసంగిస్తూ మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటించినప్పుడు కుటుంబం మరియు దేశం అభివృద్ధి చెందుతుందని, అలాగే వివిధ పొదుపు విషయాలపై మరియు సైబర్ క్రైమ్ విషయాలపై మహిళా విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ కనీస్ ఫాతిమా, డా డి నవీన్, ఎన్ఎస్ఎస్ సంధానకర్త సిహెచ్ వెంకటయ్య, ।శీతిది ఐక్యూ ఏసి కన్వీనర్ డా పి జ్యోతి, సంపత్, రమేష్, భాస్కర్, శేఖర్, జీవ వేణి, సుమలత, మున్ని, భావన, అభిలాష్ తదితర అధ్యాపకులు బ్యాంకు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడుపంబాపురంలో శివరాత్రిఉత్సవాలు,,,!!

**క్రీడోత్సవాలు నిర్వహన, సిద్ధమైన గుడినిర్వహాకులు**

**నాలిపుల్లమ్మ, అంగరంగవైభవంగా జాతరనిర్వహానకు సిద్దం.**

*తాడ్వాయిప్రభాతవార్త(25ఫిబ్రవరి)*



శివరాత్రి ఉత్సవాలకు గ్రాలలోని ఆలయలు ముస్తాభైనాయి. ఈక్రమంలో మండలంలోని కాటాపురం ఆలయం, పంబాపురం లోని శివాలయం ముస్తాబు చేశారు. గుడినిర్వహాకులు పూజారి నాలిపుల్లమ్మ, రవి ఉత్సవాలు నిర్వహనకు సంసిద్దం చేశారు. పంబాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శివరాత్రి ఉత్సవానికి తరలివస్తారు. శివ, పార్వతల కళ్యానానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. రాత్రంతా భక్తులు ఉపవాస దీక్షలు ఉంటారు. గ్రామాలలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగ చేస్తారు. ఓంనమ;శివాయ నామస్మరణ మారుమోగుతుంది.

## నేడు గోరికొత్తపల్లి సదాశివ దేవాలయంలో ప్రత్యేక పూజలు

*రేగొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గోరికొత్తపల్లిలో శ్రీ సదాశివ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు నంది శివ, నంది విజయ్ కుమార్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం పార్వతి, పరమేశ్వరులకు మంగళ వాయిద్యాలతో మేలుకొలుపు సేవ, సహస్ర లింగార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. శివపార్వతుల కళ్యాణం రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమాలలో మండల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

## విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

**హన్మకొండ డి.ఐ.ఈ.ఓ.ఆఫీస్ ముందు పి.డి.ఎస్.యు. ధర్నా**

*ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బాలసముద్రం :*

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా, రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ, పూర్తిస్థాయి ఫీజు చెల్లించట్లేదనే నెపంతో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా



"అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్ల కు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని" డిమాండ్ చేస్తూ హన్మకొండలోని అశోక సెంటర్ లో గల జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి(డి.ఐ.ఈ ఓ) ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా డి.ఐ.ఈ.ఓ. ఏ.గోపాల్ గారికి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీ చైతన్య ,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే 100 రేట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఒక కాలేజీ పేరుమీద పర్మిషన్ తీసుకొని, ఎలాంటి పర్మిషన్ లేకుండానే అనేక బ్రాంచీలు ,సెక్షన్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థులను దోచుకుంటున్నా అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులు,ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, వంశీ, అజహార్, రాకేష్, కార్తీక్, రవి,అఖిల్, మణిదీప్, కళ్యాణ్, పృద్వి, వీరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## హయగ్రీవ చారి గ్రౌండ్ లో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం

**ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించండి**

**పరమ శివుడి ధ్యానంలో ఈ శివరాత్రి గడపండి ..**

**చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి**

*ప్రభాతవార్తా సుబేదారి:*

బుధవారం రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు సాయంత్రం ఐదున్నర గంటలకు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఆధ్యాత్మిక సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించండి పరమశివుడి ధ్యానంలో ఈ శివరాత్రి గడపండి అనే నినాదంతో ఈ శివరాత్రి పర్వదినాన్ని ఆధ్యాత్మిక సాంస్కృతికంగా సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు చైర్మన్ రాకేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమానికి అతిథులుగా చిలుకూరి బాలాజీ ముఖ్య పూజారి సి ఎస్ రంగరాజన్ ప్రవచకులు, స్వామి ప్రణవానంద గీత సార ప్రవచకులు జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు దేశపతి శ్రీనివాస్ అనంత శ్రీరామ్ గడ్డం సమ్మయ్య తోపాటు గాయకులు శ్రీకృష్ణ మాట్ల తిరుపతి శిరీష సత్యభామ స్వాతి బిక్షమమ్మ అనిత యాదవులు పాల్గొని మహాశివరాత్రి రోజున సాంస్కృతిక ఆధ్యాత్మిక శోభ తీసుకురానున్నట్లు తెలియజేశారు ఈ మహాశివరాత్రి కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా భక్తులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు

## హనుమకొండ జిల్లాలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై చర్యలు చేపట్టాలి..

**సెంట్రల్ జోన్ డిసిపి సలీమా**

*ప్రభాత వార్తా సుబేదారి:*

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫిబ్రవరి నెలలో నమోదైన 9



గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు!

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

తమిళనాడులోని పెరియార్ విశ్వవిద్యాలయంలో ఈనెల 28 నుంచి మార్చి 3వ తేదీ వరకు నిర్వహించు సౌత్‌జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన బిఎఫ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కె వినేష్, డి శ్రీనివాస్ ఇద్దరు విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థులని అభినందిస్తూ మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలను కూడా సమానంగా ప్రోత్సహిస్తున్నామని, కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా రాణిస్తున్నారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిసకావొద్దు

**- మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మత్తుపదార్థాల నియంత్రణపై విద్యా, వ్యవసాయ, ఎక్సైజ్, పోలీసు, వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో ప్రతీశుక్రవారం నిర్వహిస్తోన్న బ్యాగ్‌డే ను సమర్థవంతంగా నిర్వహించాలని, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ప్రతి పదిహేను రోజులకోసారి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలన్నారు.యువత మత్తుకు బానిస కావొద్దని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం గురించి ఫిర్యాదు చేయడానికి డయల్ 100నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా సమాచారాన్ని సీల్డ్ కవర్ ద్వారా ఎస్హెచ్ఓలకు, పోలీసు అధికారులకు, కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమని, ఎటువంటి భయాలు, అపోహలకు గురికావొద్దని, ఈ విషయమై సమాచారం ఇచ్చిన వారికి రూ.5వేల నజరానా ఇస్తామని ప్రకటించారు.ఈ సమీక్ష సమావేశంలో డీఏఓ రామారావు నాయక్, డీఈఓ రమేష్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన వచ్చే నెల రెండో తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్‌బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి రెండవ తేదీకల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్ప వని స్పష్టం చేశారు.ఈ మాసంలో ప్రతిశుక్రవారం, ముఖ్యమైన రోజుల్లో మసీదుల వద్ద ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, ఆశాలను నియమి ంచాలని, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏమైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

**- ఆర్థిక సాధికారత సాధించేందుకే మహిళశక్తి క్యాంటీన్‌లు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

ప్రభుత్వ చేయూతతో మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలని, వారి ఆర్థికంగా సాధికారత సాధించేందుకు ఇదిరా మహిళా శక్తి క్యాటిన్‌లు అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ మున్సిపాలిటీ కార్యాలయం ప్రక్కన ఇందిర మహిళాశక్తి పథకం కింద ఏర్పాటుచేసిన శ్రీ అన్నపూర్ణేశ్వరి మెస్‌ను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా మంగళవారం ప్రారంభించారు.మెప్మా ఆధ్వర్యంలో లతశ్రీ మహిళా సంఘంసభ్యులు క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు.మున్సిపల్ స్థలంలో నిర్మించిన మహిళాశక్తి క్యాంటీన్ నిర్మాణం కొరకు 45లక్షలు ఖర్చు కాగా 20లక్షలు బ్యాంకు రుణం అందించినట్లు మెప్మా అధికారి తెలిపారు. అనంతరం మహిళాశక్తి క్యాంటీన్ నిర్వహణ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మహిళా మణులు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సాధికారిక దిశగా కొనసాగాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని తోటివారికి ఆదర్శంగా నిలవాలన్నారు. క్యాంటీన్ నిర్వహణ పట్ల నిర్వాహకులు అత్యంత శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యతమైన రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ పేరు తెచ్చుకోవాలన్నారు.పరిశుభ్రత అత్యంత ప్రధానమైనదని మర్చిపోరాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మెప్మా అధికారి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదమరిస్తే.. అంతే..

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)

మహాశివరాత్రి సందర్భంగా వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి మూడు రోజుల పాటు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి జాగారాలు చేపట్టి శివున్ని కొలుస్తారు. నేటి నుంచి మహాశివరాత్రి



మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మహోత్సవాలు మూడు రోజులు ఘనంగా జరగనున్నాయి. ఈ మూడు రోజుల్లో వేలాది సంఖ్యలో భక్తులు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుంటారు. జాగారాలకు వచ్చే భక్తులు తమ వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా ఆదమరిస్తే ప్రమాదానికి గురికాక తప్పదు. పాలంపేట నుంచి రామప్పకు వచ్చే మార్గంలో చిన్న కల్వర్టు వద్ద అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలి. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటం వలన కల్వర్టు వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఆ కల్వర్టుకు ఒకవైపు రక్షణ దిమ్మెలు సరిగ్గా లేనందున ఆదమరిస్తే అంతే సంగతులు అన్నట్లు కాలువలో పడే అవకాశాలు ఉన్నాయి.. కాలినడకన వెళ్లే భక్తులు, వాహనదారులు ఆ కల్వర్టు వద్ద అప్రమత్తంగా ఉంటే ఎలాంటి ప్రమాదాలు జరుగవు.

# శివరాత్రి వేళ... ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ అంక్షలు

## ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

బుధవారం ట్రైసిటీ లోని హన్మకొండ,వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో పలు ట్రాఫిక్ ఆంక్షలు చేపడుతున్నామని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలిపారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాదిగా తరలివస్తారని కానీ ఆలయం దగ్గర పరిసరాలలో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేకపోవడం వల్ల భక్తులు సాధ్యమైనంత త్వరగా ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో ట్రాఫిక్ రాకపోకలను క్రమబద్దీకరణ చేయడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగా ములుగు శ్రీ రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే భక్తుల వాహనాలను అలంకార్ జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారు. హన్మకొండ చౌరస్తా నుంచి వచ్చే భక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారు. కావున భక్తులు ఇది గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలని మనవి. అలాగే ములుగు శ్రీ రోడ్డు నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వాహనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. మరియు అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు ( కాపువాడ వైపు)రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. మరియు రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవు. అలాగే బాలంజినేయ దేవాలయం నుంచి కాపువాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. అలాగే హన్మకొండ చౌరస్తా నుండి వేయిస్తంభాల గుడి వైపు ప్రయాణించే సాధారణ వాహనదారులు, అమృత జంక్షన్ నుండి యాదవనగర్ మీదుగా వెళ్లవలెను. అంతే కాకుండా వేయిస్తంభాల ఆలయ పరిసర ప్రాంతాలలోని మెయిన్ రోడ్డులో వాహనాలను పార్కింగ్ చేయరాదు. ఈ ఆంక్షలు 26 22025 ఉదయం 3 గంటల నుండి 2722025 మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని కావున ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర ప్రత్యామ్నాయ రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ఏసిపి తెలిపారు.



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలి

**అధికారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదేశాలు**

**క్షేత్ర స్థాయిలో చివరి ఇంటి వరకు నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్**

**నీటి సరఫరా తీరు మెరుగు పట్ల కలెక్టర్, కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు...**

**స్ట్రాం వాటర్ డ్రైన్ పనుల కారణం గా ఏర్పడిన నీటి సరఫరా సమస్య క్రమబద్దీకరణ....**

**ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కమిషనర్...**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో మంగళవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్య రాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకొగా నీటి సరఫరాను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణం గా చివరి పాయింట్( టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరా లో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని ఇటీవల స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిన నేపథ్యం లో నీటి సరఫరా ను పునరుద్ధరణ చేయడం జరిగిందని ప్రస్తుత నీటి సరఫరా తీరు పై ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యం లో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని, ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయి లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న బల్దియా ఏఈ హరి కుమార్ నీటి సరఫరా జరుగుతున్న తీరు పై వాకబు చేయడం పట్ల ఏఈ ని ప్రశంసిసచారు. ఈ సందర్భం గా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కావన్నాయని తద్వారా శివ నగర్ ప్రాంతం లో వేసవి కాలం లో నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.మంచి నీటి సరఫరా పై స్థానికుల అభిప్రాయాలు





**అధికారుల స్పందన తీరు బాగుంది:**

రాజమణి, స్థానికురాలు స్ట్రాం డ్రైన్ నిర్మించే క్రమం లో నీటి పైపులు దెబ్బతిని సరఫరా లో అంతరాయం కలిగినపుడు నీటి సమస్య లేకుండా అధికారులు వెంటనే స్పందించి నీటి ట్యాంకర్ లను పంపించి త్రాగు నీటి కి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఏదైనా అనివార్య కారణాల వల్ల నీటి సరఫరా లో ఆటంకాలు ఏర్పడితే అధికారులు వెంటనే మాకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సహకరించారు.

**నీటి సరఫరా తీరు పై నమ్మకం కలిగింది :**

సక్కుబాయి స్థానికురాలు (శివనగర్) కలెక్టర్ కమిషనర్ లు నీటి సరఫరా పై తీసుకున్న చర్యల వల్ల తమకు నమ్మకం పెరిగింది. అపుడున్న పైప్ లైన్ సమస్య వల్ల నీటి సరఫరా లో అవాంతరాలు కలిగినా ఆ లోటు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరా చేశారు. టేలెండ్ పాయింట్ (నల్లా వద్ద) కూడా ఇపుడు పుష్కలం గా నీటి సరఫరా జరుగుతుంది గతం లో కంటే ఇప్పుడు మెరుగైన నీరు సరఫరా చేస్తున్నారు.

# రామప్పను సందర్శించిన విదేశీయులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని రష్యా దేశానికి చెందిన యులియా సందర్శించారు.



ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు వారికి అందించారు. అనంతరం టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ద్వారా ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రామప్ప కట్టడం చాలా అద్భుతమని, శిల్పాలు చాలా అందంగా ఉన్నాయని కొనియాడారు.




# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్ష

**ఎర్రజెండా భూపోరాటాలతోనే పేదలకు భూములు**

**సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయ**

**వరంగల్ లో ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవం**

వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త

కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. మంగళవారం వరంగల్ పోచమ్మ మైదాన్ లో గల అభ్యాస్ ఫంక్షన్ హాల్లో సిపిఐ శత వార్షికోత్సవాల సభ జిల్లా కార్యదర్శి మేకల రవి అద్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా డాక్టర్ కె నారాయణ హాజరై ప్రసంగించారు. అంతకుముందు వరంగల్ ఎంజీఎం సెంటర్ నుండి అభ్యాస్ ఫంక్షన్ హాల్ వరకు సిపిఐ కార్యకర్తలు, నాయకులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ దేశంలో సిపిఐ ఆవిర్భావం జరిగి వందేళ్లు పూర్తి కావస్తున్నదని ఈ వందేళ్లలో అనేక త్యాగాలు చేసిందని అన్నారు. జాతీయ స్థాయిలో భూపోరాటానికి పిలుపునిచ్చి దేశంలో భూ సంస్కరణల అమలుకు సిపిఐ కారణమైందని అన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడింది కుడా సిపిఐ మాత్రమేనని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పంచిందన్నారు. పేదలకు భూములు పంచింది ఎర్రజెండా తప్ప ఏ ప్రభుత్వాలు చేయలేదని అన్నారు. దేశంలో సిపిఐ, ఆర్ఎస్ఎస్ ఒక్కసారే పుట్టినా ఆర్ఎస్ఎస్ మతం పేరుతో విభజన రాజకీయాలు నెరపిందని, సిపిఐ గౌరవ ప్రథమైన రాజకీయాలు చేసిందని అన్నారు. రాజకీయాల్లో వ్యాపారులు, కార్పొరేట్ శక్తులు చేరి కలుషితం చేశారని, కాని కమ్యూనిస్టుల రాజకీయాలు పవిత్రమైనవని, అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడుతారని అన్నారు. దేశంలో నక్సలైట్లను లేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పడం వీధి రౌడీ వ్యాఖ్యలను తలపిస్తోందని, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భూమి కోసం పోరాడే కమ్యూనిస్టుల నైనా, నక్సలైట్లను అయినా లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు. నక్సలైట్లతో సహా కమ్యూనిస్టుల పునరేకీకరణ కోసం తాము కృషి చేస్తున్నామని, నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి తమతో కలిసి రావాలన్నారు. ఏడు జన్మలు ఎత్తినా మోడీ, అమిత్ షా పేదల ఉద్యమాలను అణిచివేయలేరని, కమ్యూనిస్టులను ఏమీ చేయలేరని అన్నారు. ప్రపంచంలోనే కమ్యూనిస్టులు లేని దేశం ఉండదని, ఇది నగ్న సత్యమని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కలుషితం అయ్యాయని, అన్ని పార్టీలు అవినీతి, కుంబకోణాలలో మునిగిపోతున్నాయని అన్నారు. ఇటీవల డిల్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన లిక్కర్ డబ్బులో ఆప్ ఓటమి చవిచూడాల్సి వచ్చిందని అన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, భూ పోరాటాల ద్వారా వేలాది మంది ప్రజలకు నీడ కల్పించిన ఘనత సిపిఐ దేనని అన్నారు. సమసమాజం రావాలంటే, దోపిడీ పోవాలంటే ఎర్రజెండా పోరాటాలతోనే సాధ్యం అని అన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, కర్రె బిక్షపతి, సీనియర్ నాయకులు తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్కే బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, అక్కపెల్లి రమేష్, దండు లక్ష్మణ్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, సంగి ఎలేందర్, కేతరాజు ఉప్పలయ్య, టి. రహేలా, కందిక చెన్నకేశవులు, ఎం. గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



# ఈ పాపం ఎవరిదీ...!!?

**- గోశాల పేరుతో దందా..!**

**- గోవులకు మేత నిల్.. ఇన్సూరెన్స్ ఫుల్..!!**

**- బావిలో గోవుల కళేభరాలు**

**- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలముందు వెలుగుచూసిన వైనం**

**- జేఏసీ ముసుగులో కొందరు..?**

**- గోశాల నిర్వహిస్తున్న అర్చకుడిపై చర్యలకు డిమాండ్**

*పాలకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలో సభ్య సమాజం తలదించుకునే ఓ దారుణం చోటుచేసుకుంది..... ఇక్కడ పేరుకే గోశాల కానీ అక్కడ జరిగేదంతా కూడా వాటిపై వచ్చే ఆదాయం కోసం ఏర్పాటుచేసిన గోశాల... ఈ గోశాలలో ఉండే గోవులకు మేతకు గడ్డి మాత్రం ఉండదు కానీ.. వాటికి ఇన్సూరెన్స్ మాత్రం ఉంటుంది.. తిండిలేక రోజుల తరబడి బక్కచిక్కి చివరకు ప్రాణాలు పోయాక వాటిమీద కట్టిన ఇన్సూరెన్స్ సొమ్మును పెద్దమొత్తంలోనే ఆర్జిస్తున్నారనే ఆరోపణలు. పదులసంఖ్యలో గోవుల కళేభరాలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బట్టబయలు కావడం మరోవిశేషం..పాలకుర్తి పట్టణంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని ఆర్యవైశ్య సత్రం వెనుక ఓబావిలో గోశాలలోని గోవులు మృత్యువాతపడటం కలకలం రేపుతోంది. మంగళవారం ఆ ప్రాంతంలోని పొదల్లో నుంచి దుర్వాసన రావడంతో కొందరు స్థానికులు.. ఏమిటా అని చూడగా పదుల సంఖ్యలో గోవుల కళేబారాలను కనిపించాయి. దీంతో అక్కడి స్థానికులు షాక్ గురయ్యారు. ఐతే శ్రీ సోమేశ్వర దేవస్థానంలో పని చేస్తున్న ఓ అర్చకుడు గోశాల నిర్వహిస్తున్నాడు. ఇటీవల కళేబరాలకు తరలిస్తున్న క్రమంలో వందల సంఖ్యలో గోవులను పట్టుకున్న పోలీసులు వాటిని గోశాలకు అప్పగించారు. కాగా, గోవులకు సరైన రక్షణ, తినడానికి గడ్డి, మేతలేక డొక్కలు ఎండి ఆకలితో అలమటించి పదులసంఖ్యలో గోవులు మృతిచెందాయి. ఐతే హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకుని గోవులకు ఇన్సూరెన్సు చేయించి చనిపోయిన తర్వాత ఒకటి, రెండు రోజులు ఉంచి క్లైమ్ చేయించుకుని పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కేవలం గోశాల పేరుతో ఈదందా నిర్వహిస్తూ గోవులకు రక్షణ కల్పించకుండా క్లైమ్ డబ్బుల కోసమే ఉద్దేశపూర్వకంగానే గోవులకు తిండి పెట్టకుండా చంపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోవులు మృతిచెందిన తరువాత వీటిని రహస్యంగా ఆర్యవైశ్య సత్రం వెనుక ఉన్న పాడు బడిన బావిలో పడేసారు. ఐతే గతంలో చెరువులో, జెసిబి సహాయంతో పెద్ద పెద్ద గుంతలు తీసి పూడ్చి పెడుతున్నారనే ప్రచారంకూడా జోరుగా సాగుతోంది. ఇదిలా ఉండగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ గోవుల కళేబరాలతో వచ్చే దుర్వాసనతో సంఘటన వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. ఐదే ఈసంఘటనలో కొందరు జేఏసీ ముసుగులో గోవులను గోసపెడుతున్నరని స్థానికులు వాపోతున్నారు. గోవుల మృత్యువాతకు బాద్యుడైన అర్చకుడిపై చర్యలు తీసుకోవాలని గోసంరక్షణ కార్యకర్తలు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# వైభవోపేతంగా మహాఛండీ యాగం

**- భక్తిభావంతో పరవశించిన భక్తులు**

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా లోక కళ్యాణార్థం మహచండీ యాగం నిర్వహకులు ఎద్దు ప్రభాకర్ తో పాటు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన మహ చండి మహాయాగం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.మంగళవారం బచ్చన్నపేట మండల శివారు గ్రామం అయిన శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయంలో 111హోమ గుండాలతొ కూడిన మహచండీ యాగంను వైదిక నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ,గ్రామపురోహితుల అర్చపల్లి శ్రీకృష్ణ శర్మ నేతృత్వంలో గురుపూజతో ప్రారంభమైన గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, మంతపారాధన, ఆవాహిత దేవత పూజ, శ్రీ యంత్ర పూజ, శ్రీ చండీ పారాయణం, మహా మంగళహారతి యోగినిబలి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం ఆలయ పరిసరాలు, ఆలయ ప్రాంగణం భక్తిభావంతో పరవశించిపోయింది. సాయంత్రం నవార్ణ జపం, మంగళ హారతి, రజోపచారపూజ వేద మంత్రోచ్ఛారణలు, నడుమ జరిగాయి. చండీ పారాయణాలు, హవనాదులు చేస్తూ చండీ యాగం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. యాగంలో పాల్గొన్నందుకు బచ్చన్నపేట, జనగామ జిల్లా, చూట్టూ పక్కల జిల్లాలోని భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.మహాచండీ యాగం అనంతరం శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం కమిటి మహాఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



# పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- జిల్లాలో 41సెంటర్లు... 6238మంది విద్యార్థులు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4వరకు జరిగే పది పరీక్షలకు 41సెంటర్లలో మొత్తం 6238మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున 41సిట్టింగ్ స్క్వాడ్ లు, 41చీఫ్ సూపరింటెండెంట్ లు, 41డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మోలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు సందేహాల నివృత్తికి 9000293231, 9989544981 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, వివిధశాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





**జనగామ వార్త**

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# శివపార్వతుల కళ్యాణానికి భారీ ఏర్పాట్లు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కొడవటూరు సిద్ధులగుట్ట సిద్ధేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణానికి భారీ ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయంలో మహా న్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకం, బిల్వార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, దీర్ఘప్రసాద వితరణ, రుద్రహోమం నిర్వహించారు. శతరుద్రాభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను ప్రధానార్చకులు ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో ఆర్చకబృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ చిందంవంశీ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మకరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి, వల్లాల సత్యనారాయణ, ఇర్ల శివరాములు, సుత్రేమి రామకృష్ణ, మంతపూరి రాములుగౌడ్, బాలబాస్కర్, నేరేల్ల రాజేష్, రావుల బిక్షపతి, కాసిరెడ్డి శ్రీనివాస్, పెలివెల్లి వెంకటయ్య, కిసరి రమేష్ ముదిరాజ్, అర్చకులు ఓం నమఃశివాయ, ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్మికాంతరెడ్డి, భాను ప్రకాష్‌రెడ్డి, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సోమేశ్వరాలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

*పాలకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర మంగళవారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజు గణపతి పూజతోపాటు బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈవో మోహన్‌బాబు ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను పలుశాఖల అధికారులు పర్యవేక్షించారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. గుట్టపైకి వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా చేపట్టి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీబీ నర్సయ్య సి మహేందర్రెడ్డి, ఎస్ఐలు పవన్‌కుమార్, పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా నిరంతరం జరగాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

విద్యుత్ సరఫరా నిరంతరం జరగాలని, ట్రిప్ అయితే వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వెనుక ఉన్న 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ భాషా మంగళవారం సందర్శించి నిర్వహణ తీరును విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముందుగా సబ్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయం, సాయినగర్, జ్యోతినగర్, కలెక్టర్ ఆఫీస్,సూర్యాపేట రోడ్‌ల విభాగాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు వివరిస్తూ జిల్లాలో 78సబ్ స్టేషన్‌లు ఉన్నాయని, సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. అనంతరం కలెక్టర్ రికార్డులను పరిశీలిస్తూ ఆన్లైన్ విధానం చేపట్టాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను అడిగి తెలుసుకున్నారు. లాగ్‌బుక్ నిర్వహించాలన్నారు.విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.కలెక్టర్ వెంట ఆపరేషన్ డి.ఈ.లక్ష్మీనారాయణ రెడ్డి, టెక్నికల్ డి.ఈ.గణేష్, ఏ.డి.ఈ. జనగామ ఆపరేషన్స్ వేణుగోపాల్, పట్టణ ఏ.ఈ.2 పి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ప్రజా గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రశ్నించే ప్రజా గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. స్థానిక నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సమాజం పురోగతిపై సమగ్ర అవగాహన కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు నర్సిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పోరాటే ప్రజా



గొంతుకను గెలిపించుకోవాలని కోరారు. సమస్యలపై అవగాహన లేని అవినీతి అవకాశవాద అభ్యర్థులను ఓడించాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.




## మూడు రోజులు మార్కెట్‌కు సెలవు

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి మూడు రోజులు సెలవు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 26-02 బుదవారం మహాశివరాత్రి, 27న జాగరణ, 28 అమావాస్య సందర్భంగా మూడు రోజులకు సెలవు దినాలను రైతు సోదరులు గమణించాలని, తిరిగి 1-03-2025న పున:ప్రారంభం కానున్నట్లు వారు ఒక ప్రకటణ ద్వారా తెలిపారు.

## గర్భిణీల నమోదు వందశాతం చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు వందశాతం పూర్తి చేయాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆకస్మికంగా రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఫార్మసిస్ట్ గది, ప్రసావాల గది ఒపి రిజిస్ట్రార్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు పూర్తి స్థాయిలో నమోదు చేయాలన్నారు. 30సంవత్సరాల పైబడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేయాలన్నారు. టిబి వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి తెమడ పరీక్షలు చేయాలన్నారు. చిన్నపిల్లలకు వందశాతం టీకాలు పడేవిధంగా చేయాలన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో, సబ్ సెంటర్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సిహెచ్ఓ సాలోమి, సూపర్వైజర్ సంధ్యారాణి, స్టాఫ్‌నర్స్ సబిత, జ్యోతి, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, ఎల్‌టి స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహమాన్ పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకం పనులు వేగవంతం చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డ్ ఉన్న ప్రతి కూలీ ఉపాధి హామీ పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. రాబోయే వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్య ఉన్న చోట బావులను అద్దెకు తీసుకొని నీటిని ప్రజలకు అందేవిధంగా చేయాలన్నారు. గ్రామాల్లో పైపులైన్లు లీకేజ్, గేట్‌వాల్లను చూసుకునేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది చూసుకోవాలన్నారు. గ్రామాల్లో పరిశుధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కొండల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సంతోష్, వైనాల రాజు, సతీష్ కుమార్, దేవేందర్, అశోక్‌రెడ్డి, శేఖర్, వైనాల యాదగిరి, కవిత, స్పందన, ఎస్కే యస్మిన్, దిలీప్‌కుమార్, అనిల్ కుమార్, శివకుమార్, ఆనంద కుమార్, శ్రీనివాస్, పులి రఘుపతి, ప్రవీణ్ కుమార్, స్రవంతి, రజిని, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన బట్టు సాంబయ్య

నల్లబెల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు సామాజికవేత్త తెలంగాణ విద్యావంతుల ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు సాంబయ్య పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవల సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఎలాంటి ఆందోళనకు గురికాకుండా కష్టపడి చదివి ఉత్తమ జీపీఎస్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పరిషత్ తాసీల్దార్ ముప్పు కృష్ణ, మండల ఆర్ఐ కార్తీక్, ఉపాధ్యాయ బృందం పాల్గొని సాంబయ్యను అభినందించారు.

## గణితం అండ్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్దార్థ విద్యార్థుల అపూర్వ ప్రతిభ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



శ్రీనివాస్ రామానుజన్ రాష్ట్రస్థాయి గణిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్దార్థ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జిల్లా స్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి పి.శశాంక్ గణితంలో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు, 5వ తరగతి విద్యార్థి ఇ.లక్ష్మి త్రిపుర రాష్ట్రస్థాయి 6వ ర్యాంకు మరియు 8వ తరగతి విద్యార్థి జి.సిద్దార్థ గణితంలో జిల్లా 2వ ర్యాంకు, ఏడవ తరగతి విద్యార్థి కే.ఆది ముఖేష్ సైన్స్ జిల్లా 3వ ర్యాంకు మరియు జిల్లాస్థాయి కన్సోలేషన్ విభాగంలో ఎ.సంతోష్.ఎమ్.ధరణి ప్రియ, ఎమ్.సింధు, జస్వంత్, వైశాలి, శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏ కరుణాకర్ రెడ్డి, ఎస్ఆర్ఎఫ్ కో ఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.ప్రభాకర్ రావు అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా జి.మానస, డిఈఓగా గణేష్, ఉపాధ్యాయులుగా మౌనిక, ఐశ్వర్య, తేజశ్రీ, తన్వర్‌లు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రభాకర్ రావు, వెంకటరమణ, కృష్ణమూర్తి, హరి, భిక్షపతి, శ్రీనివాస్, సహెద, మధుబాబు, పాల్గొన్నారు.

## చింతచెట్టు కూలి వ్యక్తి మృతి

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



చింతచెట్టు కూలి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మాదన్నపేట ఎస్సీ కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చుంచు రవి అనే వ్యక్తి ఎస్సీ కాలనిలో చింతచెట్టు క్రింద చింతకాయలు సేకరిస్తుండగా పై నుంచి చెట్టు తుమ్మ కూలి మీద పడింది. దీంతో రవి మృతిచెందినట్లు బాధితులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## పోషకాహార ఆవశ్యకతపై అవగాహన

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



పోషకాహార ఆవశ్యకతపై ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని శాంతి మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ నల్లవెల్లి రాజు మరియు మండల కో ఆర్డినేటర్లు ఉషా కొమ్ముల శివాజీ కొత్తపల్లి విజయ్ కుమార్ రొల్ల పాల్గొని మాట్లాడుతూ మనం తీసుకునేటువంటి ఆహారంలో కార్బోహైడ్రేట్స్ విటమన్లు మినరల్స్ ఫ్యాట్స్ మొదలైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను రోజువారి ఆహారంగా తీసుకోవాలని వివరిస్తూ ఐరన్ లోపం వల్ల గర్భిణీ స్త్రీలలోనూ బాలింతల్లోనూ కౌమార బాలబాలికల్లోనూ రక్తహీనతకు కారణమని అందుకు నివారణ మార్గంగా ఐరన్ ఎక్కువగా ఉండేటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు వయోజన స్త్రీల లోపల వచ్చేటువంటి థైరాయిడ్ గాయిటర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు అయోడిన్ లోపం వల్ల ఏర్పడతాయని అందుకు నివారణ మార్గంగా ఆకుకూరలు కాయగూరలు పండ్లు, పళ్ల రసాలు, పాలు, పెరుగు మజ్జిగ, చేపలు, చికెను, కోడిగుడ్డు మరియు రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి త్రినధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. సమైక్య అధ్యక్షులు సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను అశీర్వాదిస్తున్న మాజీ మంత్రి

దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం మాజీ జెడ్పిటిసి ఆరె సుదర్శన్ రెడ్డి రమాదేవి దంపతుల కుమారుడు వీరరాఘవరెడ్డి-హిమాబిందుల వివాహం గీసుగొండ మండలం పిడిఆర్ గార్డెన్‌లో జరుగు వివాహానికి వరంగల్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమలభద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్ రావు, నాయకులు రేవూరి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ఎరువుల కొరత రాకుండా సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాం సాయి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించిన ఆయన, రైతుల అవసరాలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 1950 టన్నుల యూరియా డీలర్ల దగ్గర, 650 టన్నులు మార్కెఫెడ్ వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. రానున్న వారం రోజుల్లో అదనంగా 2 వేల టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 315 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, 57 ప్రభుత్వ దుకాణాల ద్వారా ఎరువుల విక్రయం జరుగుతోందని వివరించారు. ఎరువుల సరఫరా ఆధార్ నమోదు ప్రకారం మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోజువారీ విక్రయాలను సమీక్షించి, అవసరాన్ని బట్టి ఎరువుల కేటాయింపులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, భూపాలపల్లి మండల వ్యవసాయాధికారి సతీష్ పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



మహిళా ఆర్థిక సాధికారాత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ మహిళా సాధికారత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కుటుంబానికి తద్వారా దేశాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి. కుటుంబంలో ఆర్థిక ప్రగతి కనబడాలంటే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పొదుపును పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఎస్సై

*గణపురం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళులో మహాశివరాత్రి పర్వదిన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఎస్సై రేఖ అశోక్ పరిశీలించారు. శివ పార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు వస్తున్న భక్తులు చెల్పూర్ నుండి ధర్మారావుపేట మీదుగా వచ్చే వాహనాలు ఐకెపి సెంటర్ లో ద్విచక్ర వాహనాలు కార్లు పార్కింగ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా గాంధీనగర్ వెలుతుర్లపల్లి మీదుగా వచ్చే భక్తులు సినిమా థియేటర్, వెంచర్ సమీపంలో వాహనాలను పార్కింగ్ చేయాలని ఎస్సై తెలిపారు. ప్రతి ఒక్కరు వాహనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే నీలపాలని, ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపితె జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.



## మార్కెట్ చైర్ పర్సన్ శ్రీదేవి సేవలు శ్లాఘనీయం

**మహిళ సభ్యత్వ నమో దులో మొదటి స్థానం**

**గాంధీభవన్ లో ఘనంగా సన్మానం.**

*చిట్యాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ సేవలు శ్లాగ నీయమని ఏఐసీసీ అధ్యక్షురాలు అలకాలాంబ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గాంధీభవన్ లో నారీ న్యాయ సమ్మేళనం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమో దులో జయశం కర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి మొదటి స్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర మహిళ నాయకత్వం ఆమె సేవలను గుర్తించి , శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుంద ని ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు , రాష్ట్ర, జిల్లా ,మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు ఇలాంటి గుర్తింపునిచ్చిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావుకు, జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఈత ప్రకాష్ రెడ్డి కి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా, మండల నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన సాంబమూర్తి ఆలయం

*గణపురం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ గ్రామంలో శ్రీ సాంబ మూర్తి శివ దేవాలయం మహా శివ రాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాశివరాత్రి పర్వదినాన భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకోవాలని కోవావని ఆలయ కమిటీ చైర్మెన్, రాందాస్ ప్రభాకర్, వైస్ చైర్మెన్ జెట్టి కనకరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెల్పూర్ తో పాటు పరిసర గ్రామ భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్ననున్నారు అని శివ పార్వతులకళ్యాణం, సాంస్కృతిక కార్యక్రమం లో భాగంగా భజన, స్కూల్ విద్యార్థుల చే నృత్యం, స్పెషల్ ఇన్విటేషన్ ఆర్కెస్ట్రా ప్రోగ్రామ్, వుంటుంది అని కావున భక్తులు పెద్ద మొత్తం లో విచ్చేసి కనులరా శివ పార్వతులకళ్యాణం ను తిలకించి, తీర్థప్రాసాదములు స్వీకరించి విజయవంతం చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు హరి రఘు శర్మ, సాయి శర్మ, ధర్మ కర్తలు, రసమడుగు శాంత లక్ష్మణ్ రావు, పొనగంటి, మొగిలి, పొగాకు గోపి తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో అఖండ ధ్యానం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి 1000 క్వాటర్స్ (రామప్ప కాలనీ)లో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2622025 సాయంత్రం 6 గంటల నుంచి 2722025 ఉదయం 6 గంటల వరకు సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా ధ్యానం క్లాస్, సజ్జన సాంగత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, భజన ప్రోగ్రాం నిర్వహించబడతాయని స్థానిక పిరమిడ్ నిర్వాహకులు సీతా మహాలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పిరమిడ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం ముఖ్యఅతిథిగా పాల్గొని ధ్యాన, జ్ఞాన సందేశం ఇస్తారని తెలియజేశారు. కావున జిల్లాలోని పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు సకాలంలో హాజరై మహాశివరాత్రిని విజయవంతం చేయాలని కోరారు.

## భగత్ సింగ్ కాలానికి వాసులకు ఇంటి నెంబర్లు కేటాయించాలి

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వే నెంబర్ 280 లో భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లు కేటాయించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ కోరారు. గత మూడు సంవత్సరాలుగా పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి. సొంత ఇల్లు లేక వేలకు వెలు కిరాయిలు కట్టలేక అక్కడనే జీవనం కొనసాగిస్తున్న వారందరికీ ఇంటి నెంబర్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 58 ప్రకారం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో 60 గజాల స్థలం కేటాయించవచ్చని జీవోలో ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. అనేక ఇబ్బందులు పడుతూ కుంటుంబాలతో వున్నప్పటికి వారిని ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. భగత్ సింగ్ కాలని లో మోళిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీర ద్వారా మంచినీరు, కరెంట్, సైడ్ డ్రైనేజ్, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇప్పటికేనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్పందించి భగత్ సింగ్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు క్యాతారాజు సతీష్, గురిజెలా సుధాకర్ రెడ్డి, నేరెళ్ల జోసెఫ్, గడ్డం సింహాద్రి, గోనెలా తిరుపతి, పొనగంటి లావణ్య, గోలి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*



మండలం లోని చల్లగరిగ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దూదిపాల రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజిరెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు మెరుగు సంపత్, కర్రే పులిందర్ రెడ్డి, నల్ల రాజిరెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి, జయపాల్ రెడ్డి, అల్లే శ్రీధర్, తడుక కుమార్, జంపయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# కేంద్రబడ్జెట్‌ను సవరించాలి

**-రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



కేంద్రప్రభుత్వ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉందని వెంటనే కేంద్రబడ్జెట్‌ను సవరించాలని రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఆకుల రాజు, గుణిగంటి రాజన్న, గోడిషాల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సెమినార్‌లో పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థికసర్వే దేశంలో సరకుల అమ్మకాలు తగ్గిపోయాయని, తగిన వేతనాలతో కూడిన ఉపాధిఅవకాశాలు పడిపోయాయని పెర్కొంటే మోడి ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. దేశంలో 22కోట్ల ప్రజలు రోజుకు రూ.300మాత్రమే వేతనాన్ని పొందుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం నెలకు రూ.4628తో కుటుంబ బ్రతకాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. స్థూల జాతియోత్పత్తిని పెంచకుండా వికాసిత్ భారత్‌ను ఎలా సాదిస్తారని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26బడ్జెట్ సరళీకృత ఆర్థిక విధానాలను మరీంత వేగంగా అమలుజరిపేందుకు దోహదం చేస్తుందన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ కూలీలు, పేద రైతులు, కౌలు రైతుల ఊసే లేదన్నారు. పెరుగుతున్న ప్రజల అవసరాలను తీర్చేవిధంగా బడ్జెట్ లేదన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆహార సరకుల ద్రవ్యోల్బణం పెరిగిన నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు పెంచాలన్నారు. జీఎస్టి పేరుతో ప్రజలపై పన్నుల బారం పెరిగిందన్నారు. వెంటనే కేంద్రబడ్జెట్‌లో సవరణలు చేసి సంక్షేమ పథకాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు జిల్లా కార్యదర్శులు శెట్టి వెంకన్న, అలువాల వీరయ్య, కుంట ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వంసిద్ధం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధంచేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేడయం జరిగిందని, మొత్తం 1663ఓటర్లు జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాల్లో సీసీకెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు స్థానిక ఫాతిమా హైస్కూల్లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రవాణా, భద్రత, వైద్య సౌకర్యాలు కల్పించి ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డివో మధుసూదన్‌రాజు, నర్సింహస్వామి, విజయనిర్మల, డిహెచ్‌ఓ మరియన్న, ప్రేమ్‌కుమార్, సురేష్, సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి మధార్‌గౌడ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా ఆహర్నిశలు కృషిచేస్తూ నిరంతరం అభ్యసనాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో మనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్య ద్వారా అన్ని సమస్యలు పరిష్కరించుకొవచ్చని ఆ దిశగా విద్యార్థులు కృషిచేయాలన్నారు. కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అదిరోహించాలన్నారు. గత సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాదించారని వాటికి కారణమైన అద్యాపకులను అభినందించారు. 416మంది విద్యార్థులతో ఉన్న ఈ కళాశాల భవిష్యత్తులో 500అడ్మిషన్‌లు దాటి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువాలని కోరారు. అనంతరం విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళ్లెం వీరారెడ్డి, రాందాస్, కనకయ్య, వెంకటేశ్వర్లు, యాదగిరి, కళ్లెం వెంకటరెడ్డి, సామ మల్లారెడ్డి, సంజీవ, రమేష్, నయీమ్, గణేష్, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్, బుద్యానాయక్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి జాతరలో గట్టి పోలీస్ బందోబస్తు

*కురవి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తొర్రూరు డిఎస్పి కె.కృష్ణకిషోర్, డిసిఆర్‌బి డిఎస్పి జి.మోహన్‌లు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందన్నారు. జాతరకు ముగ్గురు డిఎస్పిలు, 11మంది సిఐలు, 28మంది ఎస్సైలు 200మంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారని వీరితో పాటు షీటీమ్స్, దొంగతనాలు జరుగకుండా క్రైమ్ పార్టీలు జాతర విదుల్లో ఉండనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పోలీస్‌లకు సహకరించాలని కోరారు. సీఐలు సర్వయ్య, రాజేష్, రవి, దేవెందర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాద్యాయులైన వేళ

**-ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

*మరిపెడ,ఫిబ్రవరి25,పిబ్రవరి25,ప్రభాతవార్త:*

మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాద్యాయులుగా మారి తొటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు గుగులోతు అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో లక్ష్యాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు, గురువులకు పేరు మంచిపేరు తీసుకరావాలన్నారు. స్వయం పరిపాలనలో విద్యార్థులు డిఈవోగా శ్రీనాధ్, ఎంఈవోగా అనన్య, ప్రధానోపాద్యాయురాలిగా కళానిధి, ఉపాద్యాయుని ఉపాద్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ఉపాద్యాయులు మంగిలాల్, లింగాల మహేష్‌గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్, కవిత, ఆదిలక్ష్మి, సారిక పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్‌కు ఐదు రోజులు సెలవు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు నేటి నుండి ఐదు రోజుల పాటు సెలవు ఉండనున్నట్లు మార్కెట్ చైర్మన్ ఈ.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా, 27న మహాశివరాత్రి మరుసటి రోజు జాగరణ సందర్భంగా, 28న అమవాస్య సందర్భంగా, 1న వారాంతపు సెలవు, 2న వారాంతపు సెలవు సందర్భంగా ఐదు రోజుల పాటు బంద్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐదు రోజులు రైతులు మార్కెట్‌కు సరకులు తీసుకరావోద్దని సూచించారు. తిరిగి మార్చి 3వ తేదీన మార్కెట్ యార్డు యదావిదిగా కొనసాగుతుందని తెలిపారు.

## మద్యం తయారికి పంచదార రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

*మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో ఈ నెల 24న రాత్రి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో డోర్నకల్ మండలం బొడ్రాయితండాకు చెందిన తేజావత్ వెంకన్న, తేజావత్ సేవ్రిలు ఖమ్మం నుండి అక్రమంగా మద్యం, సారాయి తయారికి పంచదార రవాణా చేస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఇట్టి రవాణాకు ఉపయోగించిన ఒక ఆటో, 50కేజీల పంచదార, రూ.5వేల విలువైన మద్యం సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్‌కుమార్, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, హచ్యనాయక్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మోద్దుల నర్సయ్యకు విప్లవ జోహార్లు

*బయ్యారం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



బయ్యా రం మండలం లోని బాలాజిపేట సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసి సీనియర్ గ్రామకమిటీ సభ్యుడు మోద్దుల నర్సయ్య సోమవారం సాయం త్రం హైద్రాబాద్‌లో పాముకాటుతో మృతిచెందాడు. అతని మృతిపట్ల బయ్యారం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి బయ్యారం సబ్‌డివిజన్ కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నర్సయ్య భౌతికకాయంపై అరుణపతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. అనంతరం తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన సంతాపసభలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, సింగనబోయిన రాములు మాట్లాడుతూ నర్సయ్య తల్లి శాంతమ్మ పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. తప్పుడు కేసులతో జైలుజీవితాన్ని గడిపిందని తల్లి వారసత్వంగా నర్సయ్య విద్యార్థి దశ నుండే పార్టీలో చేరి అనేక పోరాటాల్లో ముఖ్యభూమిక పోషించారన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ విప్లవ రాజకీయాలను అణువణువునా జీర్ణించుకున్న వ్యక్తి నర్సయ్య అని నిఖార్సైన విప్లవ నాయకునిగా పనిచేశారని కొనియాడారు. వారి మృతి కుటుంబానికే కాకుండా పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా నర్సయ్యకు ఘన నివాళులు అర్పిస్తూ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గుడిపోయిన రమేష్, సింగరబోయిన సునిత, ఎర్రమల్ల వెంకన్న, కొత్త రామదాసు, ఎర్రమల్ల పెద్దవెంకన్న, నిమ్మరబోయిన సహదేవ్, ఈడబోయిన వీరభద్రం, సుగుణ, నాగేశ్వరరావు, సురేష్, రాజు, వెంకన్న, జోగేష్ పాల్గొన్నారు.

# నూతన గుడితో మహా శివరాత్రికి ఆలయం సిద్దం

**విద్యుత్ కాంతుల వెలుగుల్లో వెల్లివిరిసిన వైనం**

**నేడు అంగరంగ వైభోవంగా స్వామి కళ్యాణం**

**భక్తులకు కళకళలాడనున్న శివాలయం**

నెల్లికుదురు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పురాతన కాలం నాటి మండల కేంద్రంలోని శివాలయం గ్రామప్రజలు,భక్తుల సహాకారంతో పక్కా భవనంతో సర్వాంగ సుందరంగా నూతన ఆలయం నిర్మాణం మాత్రమే చేపట్టినట్లు ఆలయ అర్చకులు వెలుకూచి వెంకన్న శాస్త్రి,వెల్కూచి చంద్రప్రకాష్‌లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల కేంద్రంలో ఒకటైన మహిమాన్విత రామలింగేశ్వర స్వామివారి ఆలయం చారిత్రాత్మమైనదని (ఈ దేవాలయంలో శివలింగం బ్రహ్మసూత్రంతో కలిగి ఉండటం వలన,ఈ దేవాలయంలోని శివున్ని ఒక్కసారి దర్శించుకున్నట్లేయితే వెయ్యి దేవాలయాలను తిగిరి శివున్ని దర్శించుకున్న పుణ్యాం కలుగుతుందనే ప్రత్యేకత అనేది ఈ ఆలయం ప్రత్యేకత ) కలిగిన నెల్లికుదురులోని శివాలయం



ఆలయం పాతదై శిథిలాస్దకు చేరుకోవడంతో స్వామివారి అశీస్సులు,అనుగ్రహాంతో గ్రామప్రజలు,భక్తులు స్వచ్ఛంధగా ముందుకొచ్చి వారు చేసిన ఆర్దిక విరాలాల ద్వార మేము అనుకున్న విధంగా నేడు స్వామివారి ఆలయాన్ని శాశ్వత భవన సముదాయంతో నిర్మాణం చేయడం జరిగిందని,దీనితో భక్తుల కళ నెరవేరిందని,నూతన ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు నేడు ఉదయం 7గంటలకు స్వామివారికి అభిషేకంతో పూజలు ప్రారంభమౌతాయని, సాయిత్రం 5గంటలకు స్వామివారి శోభాయాత్ర, రాత్రి 9గంటలకు పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం ఆంగరంగ వైభోవంగా జరుపడానికి వివిధ రంగులతో ఆలయాన్ని సిద్దం చేశామన్నారు.నేడు జరుగే మహాశివరాత్రి వేడుకలకు భక్తులకు కావల్సిన ఏర్పాట్లను చేశామని,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే శివరాత్రి వేడుకలతో ఆలయం కళకళలాడనునందని తెలిపారు.ఆలయ నిర్మాణానికి సహాయ సహాకారాలు అందించిన ప్రతి భక్తులకు పేరుపేరునా అభినందిస్తు,స్వామి వారి కురుణా కఠాక్షం వారివారి కుటుంబాలకు ఎల్లవేలల ఉంటాయని అశీస్తున్నామన్నారు.

## తొర్రూరు వార్త

## రూ.2.40వేల బిల్లుకు 70వేల లంచం ఇవ్వాలటా..?

**మాజీ సర్పంచ్ భర్త ఆవేదన**

నెల్లికుదురు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

మండలంలోని వస్రాం తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జయమాన్‌సింగ్ గత ప్రభుత్వంలో చేసిన స్మశాన వాటిక పనులకు సబందించిన బిల్లు ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేయడంతో బిల్లుకు సంబందించిన చెక్కును ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి వద్దకు పోతే మీకు అచెక్కు రాయాలంటే నాకు రూ.70వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా,స్దానిక మండల యంత్రాంగంతోపాటు డిపిఓ,జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు మాన్‌సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తాము చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడ్తుంటే,వచ్చినా బిల్లులు ఇవ్వడానికి జిపి కార్యదర్శి సమర్జిత్ చెక్కు ఇవ్వకుండా లంచం ఇస్తేనే చెక్కు ఇస్తానని వేదిస్తున్నాడని ఆరోపిస్తున్నారు.ఇవియే కాకుండా మాకు రావల్సిన రూ.36వేల చెక్కును,రూ.20వేల చెక్కును జిపి ఖాతాల్లో జమచేసుకుని కాజేశాడని అందుకు సంబందించిన చెక్కులను వెల్లండించారు.అక్రమాలకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టి తనకు న్యాయం చేయడంతోపాటు సంబందిత అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## వేం గురించి మాట్లాడే నైతిక హాక్కు: కాంగ్రేస్

**లిక్కర్‌దందాతో జైలుకు**

**వెళ్ళడం నిన్ను జనం మరువలేదు**

నెల్లికుదురు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

ఎమ్మెల్సీ కవిత నీవు లిక్కర్ దందాతో జైలుకు వెళ్ళడం జనం మరువలేదని,నీతి నిజాయితీ పరుడైన సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి గురించి మాట్లాడే నైతికహాక్కు నీకు లేదని,జనం ఛీదరించకుంటున్న జనంలోకి నీకు ఏలా రావాలనిపిస్తుందని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెల్ల యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అద్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఇటీవల ఎమ్మెల్సీ కవిత కేసముద్రం విచ్చేసిన సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి గురించి మాట్లాడిన మాటలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు.మరో మాట తెలంగాణ ప్రభుత్వం మిర్చి రైతులకు రూ.25వేలు క్వింటాకు ఇవ్వాలన్నావు కదా,నీ నాయిన కేసిఆర్ సిఎంగా,నీ అన్న కేటిఆర్ మంత్రిగా,నీ బావ హరీష్‌రావు మంత్రిగా,నీవు లిక్కరు రాణిగా,మంత్రిగా ఉన్నావు కదా ఏనాడైనా రైతులకు క్వింటాకు మద్దతు ధర ఇచ్చారా,మద్దతు ధర అనేది కేంద్రం పరిధిలోని సమస్య అనేది నీకు మద్యం లెక్కలు తెల్సినంతగా మిర్చి లెక్కలు తెల్వవా,ఎందుకమ్మ తెలిసి,తెలియని మాటలు మాట్లాడుతావు,లిక్కరురాణివిగా నిన్ను ప్రజలు గుర్తించారు,ఛీదరించారు,ఇంకా ఎందుకమ్మ నేను ప్రజల మనిషినని ప్రజల ముందుకొస్తావు,నిన్ను ప్రజలు తిరస్కరిస్తున్న విషయాన్ని ఇంకా గుర్తించలేదని అని వ్యగ్యాస్త్రాలు విసిరారు.మీ పరిపాలనలో మీ కుటుంబం తెలంగాణ ప్రజల అభివృద్ది పక్కన బెట్టి,దాచుకుని దోచుకుంటూ మీ కుటుంబం తొడిగిన లబ్బరు చెప్పులనుండి నేడు విమానాలు కొనేవరకు వచ్చారని,తెలంగాణను ముంచారని ప్రజలు తెసుకున్నారన్నాను.అప్పుడు రైతులు,ప్రజలు ప్రజల అభివృద్ధి,సంక్షేమం గుర్తుకు రాలేదా,కాళేశ్వరం,కారు రేసు,ఫోన్‌టాపింగ్‌లే గుర్తుకున్నాయా అని చమత్కరించారు.మరోసారి కాంగ్రేస్ ప్రభుత్వం గురించి కానీ,నీతి నిజాయితీ పరులైన ఏ వ్యక్తుల గురించి కానీ మాట్లాడే హాక్కు నీలాంటి లిక్కర్ రాణికి లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,కాడారి ఐలయ్య,వరిపెల్లి ఉప్పలయ్య,సట్ల యాకయ్య,కిషన్‌నాయక్,సుందర్‌నాయక్,యాసం వెంకటేశ్వర్లు,ఎచ్ మల్లేష్,రవి,కొంరెల్లి,నర్సయ్య,బందారపు వేణు తదితరులు పాల్గొన్నారు.



## కురవి జాతరలో వైద్యకేంద్రాల ఏర్పాటు

కురవి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, నాగేశ్వరరావులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ జాతరలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న ప్రమాధం జరిగినా వెంటనే వారికి ఆరోగ్య శిభిరాల వద్ద చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఆలయం ఎగ్జిక్యూటివ్ వద్ద ప్రధాన వైద్య శిభిరం ఏర్పాటు చేశామని, మొత్తం 64మంది వైద్య సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు.

**-విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి:** కురవి జాతరలో విద్యుత్ ఏర్పాట్లను పూర్తిచేసినట్లు డిఈ విజయ్ తెలిపారు. అన్ని ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించామన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్య ఏర్పడితే వెంటనే 1912నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రమేష్‌బాబు, ఏఈ శారధ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రశిభిరం

బయ్యారం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



సత్యా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గంధంపల్లి పిహెచ్‌సిలో మంగళవారం ఉచిత నేత్ర శిభిరాన్ని నిర్వహించారు. ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఉస్మాన్, ఎంఎల్‌హెచ్‌పి పవన్‌లు పాల్గొని రోగులకు జనరల్ చెకప్‌తో పాటు బిపీ, షుగర్, కంటికి సంబందించి ఐ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కంటి సమస్యల గురించి రోగులకు వివరించి వాద్యులపై అవగాహన కల్పించారు. ఎంఎల్‌హెచ్‌పి దివ్య, కావేరి, ఏఎన్ఎం సుశీల, స్వర్ణలత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యేకు ఆహ్వానం

కురవి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:



భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌కు ఆలయ కమిటీ తరుపున మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త రెడ్యాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డాక్టర్ శరత్, మండలపార్టీ అధ్యక్షుడు రఘువీర్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, బుక్క నాగరాజు, సీనియర్ నాయకులు ఉన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

బయ్యారం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన క్యాలెండర్-2025ను, క్యాలెండర్ స్టిక్కర్‌లను ఎంఈవో దేవెంద్రచారి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ 317జీవో పరిష్కారం, సిపిఎస్ రద్దు, తెలుగు ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుపిపిఎస్ సభ్యులు, ఉపాధ్యాయులు బిక్షం, లక్ష్మినారాయణ, రామేశ్వరరావు, శ్రీనివాస్, రవీందర్, సుధాకర్, లక్ష్మయ్య, నజీమా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బైండోవర్ ఉల్లంఘన యాబై వేల రూపాయల జరిమానా విధింపు

*కొత్తగూడ ఫిబ్రవరి 25 ప్రభాత వార్త*

బైండూరు ఉల్లంఘన చేసిన వ్యక్తిపై 50 వేల జరిమానా  మండలంలోని పొగుళ్లపల్లికు చెందిన బైరబోయిన రాములు అనే వ్యక్తికి ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీమతి బి పద్మావతి యాబై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బైరబోయిన రాములు యాబై వేల రూపాయలు చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొత్తగూడ మండలం పొగుళ్లపల్లికు చెందిన బైరబోయిన రాములు అనే వ్యక్తి గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో అతనిని కొత్తగూడ తహసిల్దార్ శ్రీమతి తి రమాదేవి గారి ముందు తేదీ 25012025 న బైండోవర్ చేయటం



జరిగింది. అయితే సదరు బైరబోయిన రాములు మళ్లీ 10022025 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది.  అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బైరబోయిన రాములు ను  కొత్తగూడ ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీమతి బి పద్మావతి గారి ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా వారు అతనికి యాబై వేల రూపాయల జరిమానా విధించడం తో బైరబోయిన రాములు యాబై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ ది, వి. బిక్షపతి తెలిపారు. ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో  ఎస్సై  శ్రీమతి ఎస్ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, నందకిషోర్, సాయి రామ్ లు పాల్గొన్నారు

## మారుమ్రోగిన వేద మంత్ర ఘోష ఘనంగా రెండవరోజు ఉత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

స్థానిక సనాతన శివాలయ ప్రాంగణం మంగళవారం వేదమంత్ర ఘోషతో మారుమ్రోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ ఆలయంలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు కార్యక్రమాలు ఆద్యంతం భక్తి ప్రపత్తుల మధ్య కొనసాగాయి. యదావిధిగా స్వామివారి సుప్రభాత సేవతో రెండవరోజు వేడుక ప్రారంభం కాగా శైవతారాధ్యసేవ, శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో నమక చమక సహిత రుద్రహోమం, చండి హోమం, యోగిని భైరవ హోమం నిర్వహించారు. ఈ హోమ క్రతవులో స్థానిక భక్తులు పలువురు పాల్గొనగా ఆలయ అర్చకుడు భానుశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అర్చకబృందం వేద మంత్రాల నడుమ హోమాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా పట్టణ వ్యాప్తంగా ప్రధాన వీధుల వెంట ఏర్పాటు చేసిన మైకుల ద్వారా వేద మంత్రాలు ప్రతిధ్వనించగా పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హోమాలతో పాటు అర్చనలు, మహాపూజ ఆరాధనలు నిర్వహించారు. స్థానిక సిఐ సూర్యప్రకాష్ మంగళవారం కూడా ఆలయ పూజల్లో పాల్గొన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ దంపతులు కూడా హోమ క్రతువులో పాలు పంచుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 26న నిర్వహించనున్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం కొరకు మంగళవాకం ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు తలంబ్రాల బియ్యం కలిపి సిద్ధం చేసారు. రెండవరోజు కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.



## జూనియర్ కళాశాలలో స్పోర్ట్సడే

*గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్పోర్ట్స్ డే నిర్వహించారు. కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు వీడ్కోలు నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు



నిర్వహించిన క్రీడా సాంస్కృతిక పోటీల్లో విజేతలైన వారికి ఈ సందర్భంగా బహుమతులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న గూడూరు సబ్ట్రెజరీ అధికారి ఎండి రఫీ, ప్రిన్సిపాల్ ఆర్ [illegible] విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధన లక్ష్యంగా పెట్టుకొని వార్షిక పరీక్షలను [illegible] ఎదుర్కోవాలన్నారు. పట్టుదలతో చదివి ఎంచుకున్న లక్ష్యాల వైపు దూసుకెళ్లాలని కోరారు. వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రిన్సిపాల్స్ మంగపతిరావు, వీరయ్య, కాళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

*గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక బద్ది పోచమ్మతల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.



స్థానిక సనాతన శివాలయానికి అనుబంధంగా నాలుగేళ్ల క్రితం నిర్మించిన ఈ పోచమ్మ గుడిలో ప్రతి శుక్రవారం పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూవస్తున్నారు. శివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బద్దిపోచమ్మతల్లి ఆలయంలో కూడా అర్చకుడు భానుశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పెసరి శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణి

*గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

ఇంటర్మీడియల్ వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్నాయక్ తన వంతు సాయం అందించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన జూనియర్, సీనియర్ విద్యార్థులు 123 మందికి పరీక్షా ప్యాడ్స్, స్కేల్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు మంగళవారం అందజేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పరీక్షా ప్యాడ్స్ను కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములుకు అందజేయగా వాటిని మంగళవారం ఆయన విద్యార్థులకు పంపిణి చేసినట్లు రమేష్నాయక్ తెలిపారు. కష్టపడి పరీక్షలకు సిద్ధమై విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## గుడి నిర్మాణానికి విరాళం

*గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ శివారు లక్ష్మీతండాలో వీరభద్రస్వామి, భద్రకాళిమాతల ఆలయాల నిర్మాణానికి యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సనప సుదర్శన్ రూ.5వేలు విరాళంగా అందజేసారు. ఈమేరకు మంగళవారం తండాకు వెళ్లి ఆలయ నిర్మాణ భాధ్యులకు ఆ మొత్తాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రమేష్, బిక్కు, వెంకన్న, యాకుబ్పాషా, సుధాకర్, మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆదివాసీ జిల్లా వైస్చైర్మన్గా పద్మ

*గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

కాంగ్రెస్పార్టీ ఆదివాసీ విభాగం మానుకోట జిల్లా వైస్చైర్మన్గా మండలంలోని దామరవంచకు చెందిన భూక్య పద్మ నియామకమయ్యారు.



ఈమేరకు టిపిసిసికి చెందిన ఆ విభాగం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ మంగళవారం ఆమెకు నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గూడూరు వార్త

## గిరిజన చట్టాలను కాపాడుకుందాం

*కొత్తగూడ, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త*

వలస  గిరిజనేతరుల నుండి 1/70 చట్టాన్ని కాపాడుకుందామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దనసరి  రాజేష్ అన్నారు.  గూడూరు మండల పరిధిలోకి 1970 సంవత్సరం తర్వాత మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన గిరిజనేతరులు గూడూరు మండల పరిధిలో 1/70 చట్టాన్ని సవరించాలని కేసులు వేయడం



దురదృష్టకరమన్నారు.  రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చి ఏజెన్సీ ప్రాంత చట్టాలను సవరించమని కేసులు వేయడం వల్ల ఆదివాసులకు నష్టం జరుగుతున్నదన్నారు. వలస వచ్చి అక్రమంగా  ఇండ్లు నిర్మించుకున్న గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు తరలించాలని  డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఏజెన్సీ ప్రాంత లో 1/70 చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా  వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.  ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీలో ఉన్న ఆదివాసి నాయకులు రాజకీయాలను పక్కనపెట్టి గిరిజన చట్టాలు కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని కోరారు. లేకుంటే  భవిష్యత్తులో గిరిజనేతరులతో ప్రమాదం ఉందని అన్నారు. గూడూరు మండల పరిధిలో లిగిళి కేసుల ద్వారా గిరిజనులకు అనుకూలంగా వచ్చిన  జడ్జిమెంట్లను రెవెన్యూ అధికారులు అమలుచేసి భూములను గిరిజనులకు స్వాధీనపర్చకపోవడం వల్లనే ఈరోజు1/70 చట్టాన్ని సవరించాలని కేసులు వేస్తున్నారన్నారు.  ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను కాపాడాల్సిన అధికారులు గిరిజనేతరులకు మద్దతుగా వ్యవహరించడం వల్లనే ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. ఈనెల 28 న మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని, ఆసక్తిగల ఆదివాసులు హాజరు కావాలని కోరారు.  ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు  తాటి సుధాకర్ తో పాటు ఆగబోయిన ప్రశాంత్,  దారం సాంబరాజు, కంగాల సురేందర్, ఈసం పాపయ్య, తాటి సారయ్య పాల్గొన్నారు.

## న్యూ డెమోక్రసీ నాయకుడు మృతి

*గంగారం, ఫిబ్రవరి 25, ప్రభాతవా ర్త*

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గంగారం గ్రామ సీనియర్ నాయకుడు సిద్ధబోయిన లక్ష్మన్న మంగళవారం ఉదయం అనారోగ్యంతో  మృతి చెందాడు. ఆయన మృతి పట్ల ఆ పార్టీ  కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.  లక్ష్మన్న పార్థివ దేహం పార్టీ జెండాను కప్పి ఎన్ డి నేతలు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మన్న చిన్న వయసు నుంచే విప్లవోద్యమంలో చేరి గంగారం ఏరియాలో క్రియాశీలకంగా పనిచేసీ ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ ఉద్యమాలకు కృషిచేసి  ఆదర్శవంతమైన



జీవితాన్ని గడిపాడని అన్నారు. తన పోరాటాల్లో అనేక నిర్బంధాలను ఎదుర్కొని చివరి శ్వాస వరకు న్యూడెమోక్రసీ పార్టీ వైపు నిలిచి అమరత్వం చందడం ఈ ప్రాంతానికి తీరని లోటని అన్నారు. ఆయ నఆశయాలను  కొనసాగించాలని కోరారు.  ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పుల్లన్న, చిన్న వెంకటయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సమ్మక్క, ఈసం జగ్గారావు, జెజ్జరిఎర్ర వెంకటయ్య, జయక్క, జెజ్జరి నిర్మల, వజ్జ నారాయణ, సారమ్మ, సరోజ  పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**-ప్రభుత్వ శాఖలను**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి25,(ప్రభాతవార్త):* ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంతో జిల్లాలోని పాటు కేజీబీవి పాఠశాల, జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరుపట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి తమతమ పరిధిలో ఉంటే వెంటనే



పరిష్కరించాలన్నారు. కేజీబివి పాఠశాలను తనిఖీ చేసి వసతిగృహంలో కిచెన్, క్లాస్‌రూం, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలన్నారు. షెడ్యుల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే వారికి అత్యుత్తమ సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో దయాలసిస్, దీర్ఘకాలిక ఎన్‌సిడి, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాల్లో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని ఆ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సిబ్బంది ఉన్నారు.

## అగుపించని సూచిక బోర్డు..!

**చెట్ల కొమ్మలతో అలుముకున్న వైనం..**

**నిర్లక్ష్యపు నీడలో సంబంధిత అధికారులు..!**

**మార్గం తెలియక ప్రయాణికుల అవస్థలు..**

*మహాముత్తారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త* మహాముత్తారం మండలంలోని కోణంపేట వాటర్ గ్రిడ్ వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు చెట్టు కొమ్మలతో కనపడకుండా ఉంది. దీనితో ప్రయాణికులు ఎటు వెళ్లాలో తెలియక సతమతమవుతున్నారు. రాంపూర్ భూపాలపల్లి కి చూపించే బోర్డు కనపడక పోవడంతో కొత్తగా ప్రయాణం చేసే వారు రూటు తెలియక అనేక ఇబ్బందులు పడుతున్నారు.



## ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :* ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు. 09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్పీ

*మంగపేట ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*



మంగపేట మండల కేంద్రంలో ఉన్న జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో ఈనెల 27న ఉపాధ్యాయ ఎం ఎల్ సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్ఐ టీ వీ ఆర్ సూరి మంగపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న వారికి ఏఎస్పి ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

**శివ కళ్యాణ మహోత్సవానికి**

# ముస్తాబైన గణపురం కోటగుళ్ళు

**విద్యుత్ కాంతులతో**

**వెదజల్లుతున్న ఆలయం**

**ముఖ్యఅతిథిగా**

**హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర**

**నేడు ఆలయంలో**

**శివపార్వతుల కళ్యాణం**

*గణపురం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త* గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్ర శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ల లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబయింది. ఆలయాన్ని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ముస్తాబు చేసి విద్యుత్ కాంతులతో అలంకరించడంతో రంగురంగుల



విద్యుత్ దీపాలతో వెదజల్లుతుంది. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం అఖండ దీపారాధన తోరణబందరం ,గణపతి పూజ వాచనం, నిత్యార్చన, స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. సాయంత్రం 8 గంటలకు శ్రీ భవాని సహిత గణపేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం మంగళహారతి మంత్రపుష్పం నిర్వహించనున్నారు. రాత్రి 12 గంటల సమయంలో లింకుద్భవ కాలంలో గణపేశ్వర స్వామికి రుద్రాభిషేకం విశేష అలంకరణ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి మఠం నాగరాజు తెలిపారు. సాయంత్రం ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవంతో పాటు ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. శివ పార్వతుల కల్యాణ మహోత్సవానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఆలయ ధర్మకర్తలు అట్లూరు వెంకటలక్ష్మి నరసింహారావు పావన రాజ్యలక్ష్మి, కోటగుళ్ళు ఆలయ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలితా దేవి, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, తహసిల్దార్ అంబటి రజిత సురేష్, భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మటి నరేష్ గౌడ్ లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు

# వేసవిలో నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో* వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్



సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో, లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యుత్ కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అవసరమైన అటవీ భూముల కొరకు 28వ తేదీన విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగ దారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం

**నర్మెట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని గత పది సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన



దుర్గమ్మ దేవాలయం అభివృద్ధి కోసం దేవర కరుణాకర్ సిద్ధారెడ్డి రూపాయలు10.116 కమిటీ చైర్మన్ బుస అంజయ్య కు మంగళవారం అందజేశారు అందజేశారు కార్యక్రమంలో పాతూరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలు సందర్శిస్తున్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని వెల్దిగ్రామంలో ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవతరగతి వరకు ప్రవేశపరీక్షకు హాజరవ్వడానికి మార్చ్




10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు. ప్రిన్సిపల్ ఆదేశాలమేరకు ఆదర్శ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు గణేష్ కందగట్ల ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని రామరాయని బంగ్లా ప్రైమరీ స్కూల్ సందర్శించి ఐదవ తరగతి పిల్లలకు ఆదర్శపాఠశాల సదుపాయాలు, ప్రత్యేకతలను వివరించారు. మరిన్ని వివరాలకు 8555825955 నెంబర్‌కు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పరిపూర్ణాచారి ఆదర్శపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మారపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## వరిపంటలకు సాగునీరు అందించాలని కడియంకు వినతి

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని మేకలగట్టు ఎర్రగడ్డ తండా, జిబితండా తదితర గ్రామాలకు బొమ్మకుర్ రిజర్వాయర్ నుండి వరి పంటలకు సాగునీరు అందించాలని మాజీ ఎంపిటిసి బానోత్ బిక్షపతినాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని పలువురు రైతులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారని బిక్షపతి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల తనిఖీలు

**పాలకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలం కేంద్రంలోని ఫర్టిలైట్ షాపులను మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు అనుకూలంగా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని తహసిల్దార్ శ్రీనివాస్ సూచించారు. ధరల పట్టిక, కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి రశీదులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారి పొట్టబత్తుల శ్రీనివాస్, అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్ చంద్ర, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.



## శివపార్వతుల కళ్యాణానికి ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం కోడవటూరు గ్రామంలోని స్వయంభు సిద్దేశ్వరస్వామి సిద్దులగుట్ట మహా బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి మాజీ సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజు రాత్రి శివపార్వతుల కళ్యాణమహోత్సవానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రానున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలమాజీ అధ్యక్షుడు, సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, ఎండి.షబ్బీర్, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీసర్పంచ్ మల్లయ్య మృతిపట్ల ఎమ్మెల్యే నివాళులు

**చిల్పూర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామనికి చేదిన కాంగ్రెస్ సినియర్ నాయకులు గతంలో సర్పంచ్‌గా పనిచేసిన కావటి మల్లయ్య



(80)అనారోగ్యంతో మంగళవారం మరణించరు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన భౌతికకయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మల్లయ్య లాంటివ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, మామిడాల లింగరెడ్డి, బొమ్మిషెట్టి బాలరాజు, కేశిరెడ్డి కర్ణాకర్, మోతె మహేష్‌రెడ్డి, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, కొయ్యడ రాందాస్, రంగు రమేష్, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**పాలకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
పాలకుర్తి లోని కార్మెల్ కాన్వెంట్ విద్యాలయంలో మంగళవారం 9వ తరగతి విద్యార్థులకు ఐఐటి గ్రాడ్యుకేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖ మోటివేషన్ కార్యకర్త జోసెఫ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పట్టాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తొలిత తల్లిదండ్రులే గురువులని వారి పర్యవేక్షణ అన్ని నేర్చుకుంటారన్నారు. పదో తరగతి వరకు విద్యార్థులను కంటికి రెప్పల కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులపై ఉందన్నారు. మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపల్ లెజ్ బెత్, ఉపాధ్యాయులు వేణు కుమార్ ఆరిఫ్ తిరుమల్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబైన మల్లిఖార్జునస్వామి దేవాలయం

### నేడు మహాశివరాత్రి ఉత్సవాలు

**కేసముద్రం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
ఈనెల 26న మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు మండలంలోని ధనసరి శ్రీ మల్లిఖార్జునస్వామి దేవాలయం ముస్తాబైంది. శివరాత్రి పండుగ రోజు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామిని





దర్శించుకుంటారు. గుట్టపై ఉన్న ఆలయం వద్దకు వెళ్లేందుకు భక్తుల సౌకర్యార్థం గ్రామ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణిరవీందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో బిటి రోడ్డు నిర్మాణంతో పాటు ఆలయంపై పెద్దపెద్ద బండరాళ్లు తొలిగించి చదను చేయించారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్, మంచినీటి సౌకర్యాలను కూడా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు గుట్టపైకి వెళ్లేందుకు తమ సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.2.50 లక్షలు వెచ్చించి తాజాగా 104 మెట్ల నిర్మాణం చేయించారు. ఈ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి కళ్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఆలయానికి వెళ్లేందుకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ దంపతులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీని విమర్శించే హక్కు లేదు

**కేసముద్రం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
కేసముద్రం మండలంలో ఈనెల 24న పర్యటించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్‌పార్టీని విమర్శించడం అర్థరహితమని, తమ పాలనలో తెలంగాణా రాష్ట్రాన్ని దివాళా తీయించిన బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిలు ఘాటుగా విమర్శించారు. కేసముద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు



వ హా ట్లా డా ం ు . లిక్కర్‌స్కాంలో జైలుకు వెళ్లి వచ్చిన కవితకు వేం నరేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో జిల్లాకు చెందిన 25 మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎక్కడున్నావని విమర్శించారు. మాట్లాడేముందు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. మిర్చి పంటకు మద్దతు ధర నిర్ణయించాల్సింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని, ఢిల్లీలో బిజెపితో దోస్తీ చేసి గల్లీలో కుస్తీపడుతున్న బిఆర్ఎస్‌పార్టీ వారికి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తమ మండలానికి ఒరగబెట్టింది ఏమీలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ ప్రాంత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కవితను తీసుకొచ్చి మాట్లాడిస్తున్నారని, ప్రజలపై కపట ప్రేమను ఒలకబోస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు గుగులోతు దస్రునాయక్, బండారు వెంకన్న, బండారు దయాకర్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వసంతరావు, ఓలం రమేష్, అయూబ్‌ఖాన్, యాదగిరి, ప్రవీణ్, వెంకన్న, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, వేణు, బెలియా, రాంబాబు, సుధాకర్, బాలు, విక్కి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పై సమీజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ఫిబ్రవరి 25, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :**
మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ ,, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై వస్తున్న అపోహలు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షించారు.

# స్వచ్ఛ ఆటో డ్రైవర్లు లాగ్ బుక్కులు విధిగా నిర్వహించాలి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**తడి పొడి చెత్తను వేరుగా స్వీకరించాలని ఆదేశం.....**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ నగరంలోని స్వచ్ఛ ఆటో డ్రైవర్లు విధి గా లాగ్ బుక్కులు నిర్వహించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు.సానిటేషన్ తనిఖీలలో భాగంగా కమిషనర్ బల్దియా పరిధిలోని 26 వ డివిజన్ చార్ బౌలి ప్రాంతం లో మంగళవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించి



నిర్వహిస్తున్న తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకుని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని వేరుగా అందించేలా ప్రోత్సహించాలని స్వచ్ఛ ఆటో వాహన లాగ్ బుక్ తో పాటు డ్రైవర్ లు కుడా లాగ్ బుక్ నిర్వహించాలని, డ్రైవర్ లు విధి నిర్వహణలో ఉన్నపుడు యూనిఫాం ధరించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాం ను అమలు చేస్తూ క్రమ బద్దం గా చెత్త సేకరణ జరపాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజారెడ్డి ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్ సానిటరీ సూపర్వైజర్ భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ప్లానిటోరియం పనులు పూర్తి చేయండి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**క్షేత్ర స్థాయిలో కొనసాగుతున్న పనులను పరిశీలించిన మేయర్.....**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

మార్చి 20వతేదీ లోగా ప్లానిటోరియం నవీకరణ పనులు పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.మంగళవారం రోజున బల్దియా ఆవరణలో గల ప్లానిటోరియంలో కొనసాగుతున్న సివిల్ పనులను,



స్విమ్మింగ్ ఫుల్ పనులను మేయర్ గుండు సుధారాణి పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగుసూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్లానిటోరియంలో ఫాల్ సీలింగ్ తో పాటు ఎలక్ట్రికల్ తదితర మిగిలి ఉన్న పనులను పూర్తిస్థాయిలో మార్చి 20వ తేదీ నాటికి పూర్తిచేసి అందజేయాలని అన్నారు. అలాగే స్విమ్మింగ్ ఫుల్ పనులలో మరింత వేగం పెంచి వేసవికాలం ప్రారంభానికి ముందు పిల్లలు వినియోగించుకునేలా అందుబాటు లోకి తేవాలని మేయర్ అన్నారు. అంతకు ముందు ప్లానిటోరియం పైభాగంలో కొనసాగుతున్న ప్యాచ్ వర్క్ పనులను మేయర్ పరిశీలించారు.

# అల్ఫోర్స్ అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి నీ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిద్దాం..

**ఎడ్ల.. మహేందర్ రెడ్డి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్,మెదక్, ఉమ్మడి జిల్లాలో నీ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా,పట్టభద్రుల సంక్షేమానికి ప్రభుత్వం బలరిసిన అభ్యర్థిగా మీ నరేందర్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని శ్రీ పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గారి అదేశాల మేరకు ధామేర చింతపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యములో ఇంటి ట వెళ్లి ప్రచారం చేస్తున్నాట్లు వారన్నారు వారిలో గ్రామ అద్యక్షులు రాం సింగ్ నాయకులు పిల్లల నరేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మద్దే రాములు రోడ్డ సురేష్ కొప్పెర అనిల్ శుక్క కొమురయ్య కడారి బిక్షపతి పండుగ వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యుసుఫ్ పాల్గొన్నారు..



# రాయపర్తి మండల కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి సమావేశం

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 25*

రాయపర్తి మండలంలోని పార్టీ కార్యాలయంలో, రాబోయే ఎంపీటీసీ (లీశిగిది) మరియు సర్పంచ్ (ళ్ళీబ్బ్బు) ఎన్నికల నేపథ్యంలో, మండలంలోని ముఖ్య నాయకులతో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేయడం రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించడానికి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించడం: గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకోవాలని, ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయాలని సూచించారు..సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడానికి, వాటి ప్రయోజనాలను వారికి వివరించి,



అవగాహన కల్పించాలని చెప్పారు.ఈ విధంగా రాయపర్తి మండలంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశం, రాబోయే ఎన్నికల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కృషిని సమన్వయంగా చేయాలని నిర్ణయించారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, క్లస్టర్ కోఆర్డినేటర్ లు, తదితరులు, పాల్గొన్నారు..

# ప్రతిభ, నైపున్యాలకు పదును పెట్టాలి

*పరకాల ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త )*

ప్రతిభ, నైపున్యాలకు పదును పెట్టాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అలీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు జర్సీ లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా రాజిరెడ్డి, దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ, నైపుణ్యత సామర్థ్యాలను వెలికి తీసి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రతిభ కు పేదరికం అడ్డుకాదని, క్రీడలతో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. క్రికెట్ లో భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని అన్నారు. యువతి యువకులు ఎక్కువగా క్రికెట్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. మన దేశం నుంచి అత్యుత్తమ క్రీడాకారులు క్రికెట్లో రాణిస్తున్నారని అన్నారు. క్రీడా రంగానికి సంబంధించి క్రికెట్ ఆటలో యువతను ఎక్కువగా ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమోళి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగారాజు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడెల్లి సదన్ ,ఉడుత సంపత్ ,దాసు , డా,, రోహిత్ ,వెంకటేష్, రాకేష్ లు పాల్గిన్నారు.



# వచ్చే వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి ..

**కలెక్టర్ ప్రావిణ్య..**

*ప్రభాతవార్త సుబేదారి:*

రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ



కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. తప్పని పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగ తప్పక ధరించాలన్నారు. తెల్లని వస్త్రాలను మాత్రమే ధరించాలని, తగినంత నీరు, ద్రవపదార్థాలను తీసుకోవాలని, ఎలాంటి మత్తు పదార్థాలను సేవించకూడదని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ నుండి మహాశివరాత్రి కి ప్రత్యేక బస్సులు

**వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు**

*ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బాలసముద్రం :*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్1 డిపో నుండి పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. తేదీ: 26 ఫిబ్రవరి 2025 (బుధవారం) నుంచి 27 ఫిబ్రవరి 2025 (గురువారము) సర్వీసులు: ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు హన్మకొండ బస్ స్టేషన్ నుండి పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం కి నడపబడుతుందని తెలియజేశారు. ఈ ప్రత్యేక సేవల గురించి వివరాలు అందిస్తూ, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా పల్లె వెలుగు ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రయాణాన్ని సులభతరం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.